
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 16, ఆగస్టు 2025 | 16 పేజీలు





- రూ. 25 కోట్ల 41 లక్షలు బోనస్ రైతుల ఖాతాల్లో జమ
- రూ. 88 కోట్ల 76 లక్షల అంచనా వ్యయంతో మూసి ప్రాజెక్ట్ కాలువల ఆధునికీకరణ పనులు
- రూ. 600 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- అమలులో దూసుకుపోతున్న సంక్షేమ పథకాలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

# ప్రపంచానికే.. ఆదర్శం

## స్వాతంత్ర్య సంగ్రామం


ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

అహింసా మార్గంలో సాధించుకున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని 23 మండల కేంద్రాల్లో, 5 మున్సిపాలిటీల పరిధిలో, 475 గ్రామపంచాయతీలలో, జిల్లా కలెక్టరేట్ , ఎస్పీ, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో వేడుకలు అంబరాన్ని అంటాయి. జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రాన్ని సంపాదించుకొని ఫలాలు అనుభవిస్తున్నామని వక్తలు అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్

2 లో..



**భువనగిరి, ఆగస్టు15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ ఎం హనుమంతరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,డిసిపి ఆకాంక్ష యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు, తో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు
- స్వరాష్ట్ర సాధనకు త్యాగాలు చేసింది ఇక్కడే
- ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

# అభివృద్ధే.. లక్ష్యం

ముందుగాపోలీసుల నుంచి గౌరవందనం స్వీకరించారు. అనంతరం జాతీజెండాఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధేధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ ఎం హనుమంతరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,డిసిపి ఆకాంక్ష యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు, తో కలిసి కార్యక్రమాల్లోపాల్గొన్నారు. ముందుగాపోలీసుల నుంచి గౌరవందనం స్వీకరించారు. అనంతరం జాతీజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఆగష్టు, 15 కు విశిష్టస్థానం ఉందని, రెండు వందల సంవత్సరాల పాటు ఆంగ్లేయుల నిరంకుశ

2 లో..



## ప్రపంచానికే ఆదర్శం

### (మొదటి పేజీ తరువాయి..)

కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నరసింహ, మున్సిపాలిటీలలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా మండలాలలో సంబంధిత అధికారులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు , విద్యాసంస్థల్లో ప్రధాన ఆచార్యులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన చేశారు. తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన ఆలపించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి ఉత్తమ్ ప్రసంగించారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో నిర్వహించిన స్వాతంత్ర్య సంగ్రామం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచానికి సరికొత్త పోరాట పందాలు పరిచయం చేసిందని స్పష్టం చేశారు. ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ సమాజంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగము చేశారని వారి అడుగుజాడల్లో నడుస్తూ బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి ౹ పథకాన్ని అమలు చేసినట్లు 200 కోట్లు జీరో టికెట్ల మైలురాయి దాటడం జరిగిందని తెలిపారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందజేయడంలో భాగంగా ఇప్పటివరకు 15 కోట్ల 26 లక్షల రూపాయలు లబ్ధిదారులకు సబ్సిడీ కింద ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 500 రూపాయలు బోనస్ లో భాగంగా సన్నధాన్యానికి ఇప్పటివరకు 25 కోట్ల 41 లక్షల రూపాయల బోనస్సును రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న బియ్యం జూన్ జూలై ఆగస్టు మాసాలకు సంబంధించి 18,766 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్తగా 36వేల 812 కొత్త రేషన్ కార్డులను అందజేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కింద 366 కోట్ల 50 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు బీమా పథకం కింద 35 కోట్ల రూపాయలు నామినీలకు చెల్లించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 468 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లాలో ఐదు లక్షల 85 వేల 464 ఎకరాల ఆయకట్టు ఉంది అన్నారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు, పథకాల నిర్వహణకు కావలసిన పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆధునికీకరణ పనులకు కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు 184 కోట్ల 60 లక్షల రూపాయలు, అమరవరం ఎత్తిపోతలు, రేవూరు బుగ్గ మాదారం ఎత్తిపోతలు, మఠంపల్లి గరిడేపల్లి మండలాలలో పథకాలకు సంబంధించి మరమ్మతులు నిమిత్తం ఏడు కోట్ల 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 88 కోట్ల 76 లక్షలు అంచనా వ్యయంతో మూసి ప్రాజెక్టు కాలువల ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాకు 12, 868 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయించినట్లు 1050 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. జిల్లాలో 1,57, 530 మంది వ్యవసాయ వినియోగదారులు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నారన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 64 కోట్ల 81 లక్షల రూపాయలు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా శక్తి భవన్ల నిర్మాణము జరుగుతున్నాయని 726 మహిళా సంఘ సభ్యులకు పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టించేందుకు 29 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. 1424 సంఘాలకు 176 కోట్ల రుణాలు అందించామన్నారు. వడ్డీ లేని రుణాలు 36 కోట్ల 79 లక్షలు రుణ రాయితీని సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాల మూతబడ్డ ఏడు పాఠశాలలను తెరిపించినట్లు తెలిపారు. జిల్లాలో హుజూర్నగర్, గరిడేపల్లి, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి 600 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వైద్య శాఖలో అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు మంజూరు చేసిన నిధులు తెలిపారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖ, పరిశ్రమల శాఖ, రవాణా శాఖలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా నీరు తెప్పించి వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో మంత్రి ఫోటో దిగారు. స్వాతంత్ర సమరయోధులైన గంట లక్ష్మారెడ్డి, బిక్షమయ్యలను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు సీఈవో అప్పారావు ఆర్డిఓ వేణుమాధవ్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. సూర్యాపేట పట్టణంలో జిల్లా గ్రంథాలయ కేంద్రంలో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతన భవన నిర్మాణ పనులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కోటి రూపాయలు మౌలిక వసతులకు మంజూరు చేశామన్నారు. మరో కోటి రూపాయలు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరు చేస్తామని పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. పెన్పహాడ్, తుంగతుర్తి, మోతే, గరిడేపల్లి లలో గ్రంథాలయాల నిర్మాణానికి కోదాడ హుజూర్నగర్లలో అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు వ్యక్తిగతంగా సహకారం అందిస్తానన్నారు. రాత్రి సమయంలో ఎక్కువసేపు గ్రంథాలయాలు పనిచేసేలా అవుట్సోర్సింగ్ సిబ్బందిని నియమించేందుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, అగ్రికల్చర్ కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న, గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ అదనపు ఎస్పీలో రవీందర్ రెడ్డి జనార్దన్ రెడ్డిలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పదివేల రూపాయలు నగదు అందజేశారు. ఇమాంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు రితిక రెడ్డి, ప్రవీణ్, ఈశ్వర్, కోదాడకు చెందిన అక్షయ లకు నగదు అందజేశారు. ఇంటర్మీడియట్ లో వార్షిక పరీక్షల్లో ప్రతిభ చూపిన తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ తుంగతుర్తి విద్యార్థులు శశికిరణ్, మాత్యగిరి, ఇమాంపేట మోడల్ జూనియర్ కాలేజ్ విద్యార్థి బి ఇందు, ఏ. ఇందు కు నగదు బహుమతిని కలెక్టర్ అందజేశారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డులను పొందిన అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ శాఖ అధికారులు సిబ్బందికి మెడల్స్ తో మంత్రి సత్కరించారు. అవార్డులు పొందటం పట్ల అభినందించారు.

## అభివృద్ధే లక్ష్యం

### (మొదటి పేజీ తరువాయి..)

పాలనలో ఉన్న మన జాతి స్వేచ్ఛా వాయువులను పీల్చిన రోజు ఈరోజు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, తర్వాత తరం వారైనా బానిస బ్రతుకులు అనుభవించకుండా స్వతంత్రజీవితాన్ని అనుభవించాలనే మహాశయంతో స్వాతంత్ర్య పోరాటం లో ఎందరో మహానుభావులు సమిధలైనారన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి ౹ తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి ౹ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించమన్నారు. రూ. 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలతో విద్యుత్ ప్లాంట్లు, మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళాశక్తి క్యాంటీన్లు మొదలగు కార్యక్రమాలతో మహిళలకు అండదండలు అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం..!!తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ. 22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. జిల్లాలోని 5 నియోజికవర్గాలలో 9 వేల 398 లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయగా, వీటిలో 7 వేల 542 మంది లబ్దిదారులు ముగ్గులు పోసుకొని ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇండ్లకు నిర్మాణ దశను బట్టి 47 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. నిరుపేదలకు సన్నబియ్యం



నూతన రేషన్ కార్డుల మంజూరు :70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికిసన్నబియ్యంఅందిస్తున్నాం. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరోప్రతీక. ఒకభరోసా, భావోద్వేగం. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. మన జిల్లాలో నూతన రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ జరుగుచున్నది, జిల్లాలో 23 వేల 367 నూతన కార్డులు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా 71 వేల 530 మందికి లబ్ది చేకూర్చనైనది. గతంలో ఉన్న రేషన్ కార్డులలో అదనముగా 63 వేల 965 మంది సభ్యులను చేర్చడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ:...!!గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ. 20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. రైతు నేస్తం కార్యక్రమము ద్వారా రాష్ట్రము లోని అన్ని రైతు వేదికల ద్వారా శాస్త్రవేత్తల సలహాలను, సూచనలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వడం ప్రారంభించాము. రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 47 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగింది. జిల్లాలో "రైతు బీమా" పథకం క్రింద 1 లక్షా 36 వేల మంది నమోదు అయినారు. ఇందులో మరణించిన 588 మంది రైతుల కుటుంబాలకు 29 కోట్ల 40 లక్షల రూపాయలు బీమా నగదు జమ చేయడం జరిగింది. ప్రస్తుతం రైతు బీమా రెన్యువల్ పూర్తి అయినది. కొత్తగా 12 వేల మంది రైతులు నమోదు చేసుకున్నారన్నారు.!! 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. జిల్లాలో 202425 యాసంగి సాగుకు సంబంధించి 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 74 వేల 728 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 43 వేల 128 రైతుల నుండి కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి వారికీ 865 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. గంధమల్ల జలాశయం:...జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గంధమల్ల జలాశ్నయ నిర్మాణము కొరకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. ఇట్టి జలాశయ నిర్మాణము 1.41 టీఎం సిల నీటి సామర్థ్యంతో 358 కోట్ల 16 లక్షల రూపాయలతో ఒప్పందం చేయడం జరిగింది. ఈ జలాశ్నయ భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నవి. ఈ ప్రాజెక్ట్ క్రింద ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు, 50 చెరువులను నింపడానికి వీలవుతుందన్నారు. భునియాదిగాని, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువలు:...భునియాదిగాని కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 195 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధిలోకి వస్తుందని, చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. భూసేకరణ వివిధ దశలలో ఉన్నది. పిల్లాయిపల్లి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 58 కోట్ల 30 లక్షల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల పనులు పురోగతిలో ఉన్నవి ,ఈ కాలువ ద్వారా 16 వేల 525 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుందని, సుమారు 84 చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ధర్మారెడ్డి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 84 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది, పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుందని, 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. అంతకుముందు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డిసిపి అక్షాంశ్ యాదవ్ , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా అధికారులు , అమరవీరుల కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు . సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిధులను ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి శాసనమండలి చైర్మన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*హాలియా ప్రభాతవార్త ఆగష్టు 15*

అనుముల మండల కేంద్రం హాలియాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శాంతిలాల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత ,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రామ దుర్గారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి ,కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాస వెంకన్న ,ప్రాథమిక పాఠశాలలో మాధవి, గ్రామపంచాయతీ కార్యాలయంలో రియాజ్, ,పోలీస్ స్టేషన్లో సిఐ సతీష్ రెడ్డి ,ఎస్సై సాయి ప్రశాంత్ ,కృష్ణవేణి పాఠశాలలో నిమ్మల లక్ష్మారెడ్డి ,లక్ష ్య పాఠశాలలో నాగేండ్ల భాస్కర్ రెడ్డి ,శ్లోక పాఠశాలలో కుకడాల ఆంజనేయులు ,టైం పాఠశాలలో కత్తి కోటిరెడ్డి, వి ఎస్ ఆర్ పాఠశాలలో చివర్ల వెంకటయ్య , న్యూ కిడ్స్ పాఠశాలలో మనాది శ్రీలత, ఆకాంక్ష పాఠశాలలో ఉన్నం శ్రీనుబాబు, రవీందర్ ,అక్షయ పాఠశాలలో బిక్షపతి,



హాలియా పబ్లిక్ స్కూల్లో శ్రీనివాసులు ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుందూరు వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూరాకుల వెంకటేశ్వర్లు, జాతీయ జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి కాకునూరు నారాయణ గౌడ్ చెన్నువెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 15*

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిడమనూరు మండల కేంద్రం లో తాసిల్దార్ కార్యాలయంలో జంగాల కృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గుర్రం వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం జాతీయ జెండాను ఎగరవేశారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉప్పు సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీలో కార్యదర్శి నరసింహా చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పశు వైద్యశాలలో ఏడి డాక్టర్ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు మండలంలో జండా వందనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ బోనగిరి రమేష్, లావూరి వెంకన్న,సీఈఓ జానయ్య, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, డిటి మల్లికార్జున్, ఆర్ ఐ, శ్యామ్, యాదగిరి, మోహనకృష్ణ, మస్తాన్, శశి, అనిల్, కవిత, ఈశ్వర్, కొండేటి శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఇంటిపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

*ఆగస్టు 15 ప్రభాతవార్త*

తిప్పర్తి తిప్పర్తి మండలం కేంద్రంలోని హైవేపై ఆగస్టు 14 .2025 రోజు యువకులు దాడి చేసి గందరగోళం సృష్టించిన ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్లో విచారణ జరుగుతుందని తిప్పర్తి ఎస్ఐ శంకర్ అన్నారు ఈ దాడిలో నిందితులుగా తిప్పర్తి ఆవాస గ్రామమైన సైదుబావి గూడానికి చెందిన ఏషబోయిన మహేష్ దేవరకొండ రాకేష్ లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు మొదట వీరు గంజాయి మత్తులో ఉన్నారా అనే అనుమానంతో గంజాయి కిట్టు టెస్టులు నిర్వహించగా. అన్ని టెస్టుల ఫలితాలు నెగిటివ్గా వచ్చాయి. అనంతరం జరిగిన వివిధ విచారణలో తేదీ 14 ఆగస్టు నా తిప్పర్తి లో బోనాల పండుగ సందర్భంగా మద్యం అధికంగా సేవించడం వల్ల వీరు మద్యం మత్తులో ఈ సంఘటనకు పాల్పడినట్టు తేలింది వీరు ఇరువురు తిప్పర్తి గ్రామంలో ఒక ఇంటిపై వెళ్లి వారి ఇంటి మీద దాడి చేసినట్టుగా విచారణ తేలిందని అన్నారు .వారి ఫిర్యాదు మేరకు వీరిద్దరిపై కేసు నమోదు చేయబడ్డదని ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుందని తిప్పర్తి పోలీస్ శాఖ ప్రజలకు భద్రత కల్పించడంలో ప్రాధాన్యత ఇస్తుందని. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని. అంతేకాకుండా ఎవరైనా గంజాయి సేవించి దాడులకు పాలు పడితే ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శంకర్ తెలిపారు

## దాతలు చేస్తున్న కృషి అభినందనీయం

*పెద్దవూర ఆగస్టు 15 ప్రభాతవార్త*



దాతలు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ ఎస్ తుంగతుర్తి ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఎస్ తుంగతుర్తి పాఠశాలలో తన తండ్రి కీర్తిశేషులు జానపాటి కృష్ణయ్య యాదవ్ గారి సౌజన్యంతో జానపాటి సతీష్ యాదవ్ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్,షూస్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృష్ణ స్కూల్ చైర్మన్ వంగూరి సైదమ్మ, సత్యమ్మ జానపాటి ఆంజనేయులు, జానపాటి సాంబయ్య, జానపాటి ముత్యాలు, నడ్డి సాంబయ్య కోటేష్, కంసాని వంశీ, హరీష్, కిరణ్, సాంబయ్య తదితరులు ఉన్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ల పంపిణీ

**పెద్దవూర ఆగస్టు 15 ప్రభాత వార్త** మండల పరిధిలోని పర్వేదుల ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం దాత ఇంద్రకంటి వెంకటయ్య సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ బాటిల్స్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. దాత ఇంద్రకంటి వెంకటయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకారాలు అందిస్తానన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తమ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనోహర్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ సాధిక్, ఉపాధ్యాయులు శైలేష్, గ్రామ యువత ఆర్ కే మైపాల్ రెడ్డి, ఇంద్రకంటి అంజి, గోరడ బిక్షం అంజి, విక్రమ్, రామస్వామి ఇతరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 15:*



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హాలియా హై స్కూల్ మొదటి ప్రధానోపాధ్యాయులు, కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు స్మారకార్థం గత సంవత్సరం హాలియా హై స్కూల్లో 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి నలుగురు విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో లీళిది ఫౌండేషన్ సహకారంతో 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా హైస్కూల్లో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ దాతల సహకారంతో కష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, గంజి శ్రీనివాసులు, షేక్ షర్ఫుద్దీన్ , చంద్రయ్య ,అరవింద్ కుమార్, అక్కయ్యబాబు, ఉపాధ్యాయులు శైలజ, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, అంజయ్య, నోవా, షాబుద్దీన్, రవీందర్, పార్వతమ్మ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 15:*



హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, పోదిల కృష్ణ, నామిని సుధాకర్, కూన్ రెడ్డి, కృష్ణారెడ్డి, చెరుకుపల్లి ముత్యాలు, నకరేకంటి సైదులు మాదిగ, ప్రసాద్ నాయక్, అన్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్, యాదగిరి రెడ్డి, కొంగరి రమణయ్య, సింగారపు నాగేష్, శేఖర్ రెడ్డి,యేసు రాజు, పోలే మధు, హనుమంతరావు, పాషా, కిషోర్, నామ లింగయ్య, పానుగంటి కోటయ్య, కొండల్, శ్రీహరి, నాగరాజు,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్ ఇద్దరు పరారి..

*చింతపల్లి ఆగస్టు 15ప్రభాత వార్త :*



గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురువ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వింజమూరు గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు శుక్రవారం పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్గా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకునట్టు మరో ఇద్దరు వ్యక్తులు పరారిలో వున్నట్టు ఎస్ఐ తెలిపారు.వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు, 2500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ తెలిపారు.

## ఆర్ ఓ వాటర్ ప్యూరీ పై యర్ ప్రాథమిక పాఠశాలకు బహుకరణ

*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 15*



కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాలకు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పేద విద్యార్థులకు నిడమనూరు గ్రామానికి చెందిన సింగగిరి కొండ కిషన్ వారి చిన్నకుమార్తె డాక్టర్ పవిత్ర, డాక్టర్ సుధీర్ దంపతులు పేద విద్యార్థుల కోసం 23 వేల రూపాయల విలువ గల ప్యూరిఫైయర్ ను బహుకరించడం జరిగింది పేద విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించి నందుకు మండల విద్యాధికారి.లావూరి. వెంకన్న దాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం డి గౌతమ్ హెచ్ఎం చంద్రకళ, శ్రీను కుమార్, టీ ఝాన్సీ, పూర్ణిమ, కే స్వాతి, స్వాతి, గంగరాజు, లలిత, లక్ష్మి బాబురావు, ఎమ్మార్సీ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు**

**పలు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలకు హాజరైన ఎమ్మెల్యే**

**కోదాడ,ఆగస్టు15,ప్రభాతవార్త:**





భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంఘాలు, వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతిరెడ్డి ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే ప్రగతి మహిళా మండలిలో, మున్సిపల్ కార్యాలయంలో,తహసిల్దార్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాలలో, క్యాంపు కార్యాలయంలో,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,వివిధ ప్రైవేట్ సంఘాల ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో, పార్టీ కార్యాలయంలో, గాంధీ పార్కులో ఎమ్మెల్యే జండా ఆవిష్కరణ గావించగా, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమాదేవి, కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ వాజిద్ లు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. టిఆర్ఎస్ కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జెండా ఆవిష్కరించారు.టిడిపి కార్యాలయంలో నియోజక వర్గ కమిటీ సభ్యులు భయ్యా నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సత్యమేవ జయతే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో బైకులు ట్రాక్టర్లు కార్లతో జాతీయ జెండాలతో పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకలలో మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరణ గావించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కాపుగల్లు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.

## లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**అనంతగిరి,ఆగష్టు 15, ప్రభాతవార్త:**



లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ సుబ్బారావు అన్నారు.79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ను మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ బహుకరించారు.ఈ సందర్భంగా డా.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ అందజేయడమే కాక జీవిత కాలం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ భాధ్యత తీసుకోవడం హర్షణీయం అన్నారు.సామాజిక సేవాకార్యక్రమాలు నిర్విరామంగా అందించే లక్ష్యంతో ఫౌండేషన్ ప్రారంభించడం శుభపరిణామం అన్నారు.లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ప్రారంభంకు ముందే వారి జ్ఞాపకార్థంగా వారసులు గ్రామంలో 5లక్షల వ్యయంతో కళావేదికను నిర్మించడమే కాకుండా గ్రామంలో ఓ పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్య ఖర్చులను అందజేసి ఆ కుటుంబానకి ఆసరాగా నిలబడ్డారన్నారు.చేయూత సేవలు మాటల్లో చెప్పలేనిదని,చేతుల్లో చేసి చూపించడం అభినందనీయమన్నారు.ఫౌండేషన్ పేరుతో పేదల కుటుంబాలు వెలుగులు నింపుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల స్ఫూర్తితో లింగ యమున జయరెడ్డి సహకారంతో పేదలకు చేయూత అందించాలనే ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు.నిస్వార్థ సేవే ఏకైక నినాదంతో ఫౌండేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు.మత, కుల, రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా కేవలం సమాజ సేవ కోసం ఆవిర్భావించిన ఫౌండేషన్ అందుకు అనుగుణంగానే సేవా తత్పరతను చాటిచెబుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సింగారెడ్డి నారాయణరెడ్డి,సింగారెడ్డి రోషి రెడ్డి, గాయం అప్పిరెడ్డి, సింగారెడ్డీ శివనారా యణ రెడ్డి, కోంద్రు అనిల్,లింగ హనుమారెడ్డి, జయరాజు, శ్రీకాంత్, మధు, వెంకటేశ్వర్లు,లింగా జానికమ్మ,లింగ రామతారక, వెనెపల్లి చందర్రావు, విజయ రావు, లింగా చైతన్య, లింగా రాజశేఖర్‌రెడ్డి, లింగా బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మునగాల, ఆగస్టు 15, ప్రభాతవార్త :**



మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగరవేయడం జరిగింది. మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జెండా ఎగురవేసి పండుగ వాతావరణం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్. సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్,విద్యుత్ శాఖ వికాస్ ఏవో బుంగ.రాజు, లైబ్రరీయను అనంతుల. శ్రీను సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాలలో సైదయ్య గౌడ్ కేజీవీబీ పాఠశాలలో ప్రత్యేక అధికారి సునీత,లతో పాటు పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి బిజెపి కార్యాలయం ముందు అధ్యక్షుడు నాగేశ్వరరావు టీఆర్ఎస్ కార్యాలయం ముందు అధ్యక్షుడు తొగరు రమేష్ టిడిపి కార్యాలయం ముందు మాజీ అధ్యక్షుడు గోపాలరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి.శ్రీనివాస్, ఉప్పుల యుగంధర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం .సైదులు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం .కృష్ణ తదితరులు హాజరయ్యారు.

## ఢిల్లీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మునగాల విద్యార్థి

**మునగాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట లో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ జెండా ఆవిష్కరించి నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక లలో మండల కేంద్రానికి చెందిన వల్లోజు. అశ్విత్ తేజ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రక్షణ శాఖ ఆధ్వర్యం లో ఆన్ లైన్ క్విజ్ పోటీలు నిర్వహిం చగా 2 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కోదాడ తేజ విద్యాలయ విద్యార్థి వల్లోజు అశ్విత్ తేజ కు ప్రధానమంత్రి మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించే వేడుకల్లో పాల్గొనే ఈ అరుదైన అవకాశం లభించింద న్నారు. ఢిల్లీలో నీ ఎర్రకోటలో నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొంటాం ఆనందంగా ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ జెండా ఆవిష్కరణ, ప్రసంగాన్ని దగ్గరగా వీక్షించడం పట్ల వల్లోజు. అశ్విత్ తేజను తేజ విద్యాలయ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినంద నలు తెలిపారు.




## శ్రీకాంతాచారి ప్రాణత్యాగంతో ప్రత్యేక రాష్ట్రం

**కోదాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త:**



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు.విశ్వబ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీకాంతాచారి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.హామీల్లో భాగంగా వారి మీద ఉన్న కేసులు ఎత్తివేయాలని,వారికి పెన్షన్ ,250 గజముల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు వీరాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి శ్రీధర్‌చారి , కోదాడ పట్టణ అధ్యక్షులు హనుమాచారి, జూకంటి ఉపేంద్ర చారి, నాగ కృష్ణమాచారి, మోత్కూరి రాంబ్రహ్మంచారి, సాయి చారి,వెంగళం నరేష్ చారి,పుసోజు బ్రహ్మచారి,పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలు తగ్గే వరకు కలకోవ లో హెల్త్ క్యాంప్

**డిఎంహెచ్వో చంద్రశేఖర్**

**మునగాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



జ్వరాలు తగ్గేవరకు కలకోవలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్వో చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని కలకోవలో హెల్త్ క్యాంప్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు, వైరల్ జ్వరాలు తగ్గుముఖం పట్టే వరకు హెల్త్ సిబ్బంది విధిగా కలకోలా హాజరై వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామంలో ఇటీవలే ఆరుగురికి డెంగ్యూ వ్యాధి వ్యాపించడం పట్ల వైద్య సిబ్బందిపై ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది సర్వే ఆధారంగా జ్వరాల సోకిన వారి ఇంటింటికి ఆయన వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది గ్రామంలో వారం రోజులు పాటు డ్రైడే కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీశైలం , జిల్లా అధికారులు సురేందర్, రేపాల వైద్యాధికారి వినయ్ కుమార్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండల ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలతో పాటు,విద్యాలయాలలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు,వివిధ పార్టీల కార్యాలయాలతో పాటు,ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలు,యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి,తమ దేశభక్తిని చాటారు.స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం అర్పించిన మహనీయుల త్యాగాలను కొనియాడారు.వారి చిత్రపటాలకు పూలమాల లేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి,ఒకరికొకరు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత్ మాతాకీ జై,వందేమాతరం అంటూనినదించారు .

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 15 ప్రభాతవార్త**





భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థలలో, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రను గుర్తు చేసుకున్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. పట్టణంలోని న్యాయస్థానాల సముదాయంలో జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా, ఆర్డీవో కార్యా లయంలో ఆర్డీవో వి.శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపాల్టీలో కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సోమపంగు రామారావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గుంటిపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ తాతరాజు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐ జి.చరమందరాజు, పిఏసిఎస్‌లో చైర్మన్ జక్కుల నరేందర్,బిజెపి పార్టీ కార్యా లయంలో రిటైర్డ్ ఉద్యోగి అల్వాల చంద్రయ్య, మోటార్ సైకిల్ మెకానిక్ యూనియన్ కార్యాలయంలో టిఆర్ఎస్‌కెవి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, గ్రీన్ ఉడ్ పాఠశాలలో చైర్మన్ తుమ్మ సరితా మరెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడి వో లావణ్య,ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సైదానాయక్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ రాధికా అరుణ్‌కుమార్ దేశ్ము ఖ్, ఎండిఆర్ పాఠశాలలో చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రియదర్శినీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల్లో కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, పద్మశాలీ భవన్‌లో బొడ్డు గోవిందరావులు జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర్యదినో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయ కులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల కోసం స్థల పరిశీలన చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 15 ప్రభాతవార్త**





హుజూర్‌నగర్ మండలానికి మంజూరైన వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు సంబంధించి అనువైన భూమికోసం పట్టణ ఫరిధిలోని మగ్దూంనగర్ సమీపంలో ని సర్వేనెం. 1041 లో ఉన్న ప్రభుత్వ భూమి, ఇతర వ్యవసాయ భూములను శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు 100 నుంచి 200 ఎకరాలు వ్యవసాయ భూమి అవసరమని, అందుకు అవసరమైన భూమి సేకరణ కోసం ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మేళ్లచెరువు పరిధిలోని పాలగట్టు వద్ద ప్రభుత్వ భూములు, పాలకీడు మండలం గుండ్లపా డ్ రెవిన్యూపరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మంత్రిగా వివిధ అవసరాల నిమిత్తం తనని కలవడానికి వచ్చే హితులు,అధి . కారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూలబొకేలు, శాలువాలు కాకుండా పుస్తకాలను తీసుకొని రావాలని, వాటిని గ్రంధాలయాలకు బహుకరిస్తానని తెలిపారు. మంత్రి సూచనలు ప్రకటించిన వెంటనే చలసాని రాజీవ్, గ్రంధాలయ సంస్థకు రూ.10 వేల విరాళం చెక్కును ఈ సందర్భంగా అందించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలోని మేళ్లచెరువు, పాలగట్టు ప్రభుత్వభూమి, పాలకీడు మండలం గుండ్లపాడ్‌లో ఉన్న ప్రభుత్వ భూములను, ఇతర వ్యవసాయ భూములను రెవిన్యూ,వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్లు నాగార్జునరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,కోతి సంపత్‌రెడ్డి,మోతీ లాల్ నాయక్,చలసాని శ్రీనివాసరావు, అజీజ్‌పాషా, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి,బొడ్డు గోవిందరావు,కమలా కర్,సిఐ జి.చరమందరాజు, రజితారెడ్డి,ఎస్ఐ బండి మోహన్‌బాబు,ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందాలి

**మేళ్లచెరువు ఆగష్ట్ 15 ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ మం

డలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సక్రమంగా అందాలని అన్ని శాఖల అధికారులను కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పరమేష్, మండల వ్యవసాయ కార్యాలయంలో జాకోత్ పద్మ, మండల మహి ళ సమాఖ్య కార్యాలయంలో కొడారి సైదమ్మ, మండల విద్యాకార్యాలయంలో కాకుమాను వెంకటరెడ్డి, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రచ్చ వెంకటేశ్వరరెడ్డి, ప్రాథ మిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, పశువైద్యశాలలో డాక్టర్ కనిశెట్టి శైలజ, మేళ్లచెరువు గ్రామపంచాయితీ కార్యాలయంలో మహ్మద్ అబ్దుల్ ఫరీ ద్, వెంకటరామాపురంలో ఆకాశపు పవన్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండ,కప్పల కుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జెండా పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,ఏపివో కన్నెకంటి శైలజ,ఏపిఎం బొ ల్లెంపంగు సుధాకర్‌తోపాటు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవార అభిషేకములు

**మేళ్లచెరువు ఆగష్ట్ 15 ప్రభాతవార్త**





స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగాపంచామృత అభిషేకములు, సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడి సే వలు, విశేష అర్చనలు, ఆరాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,సు దర్శనం ప్రసాదాచార్యులు, వైష్ణవ కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం, పండ్లు పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 15 ప్రభాతవార్త**

వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ సెంటర్ ఫౌండర్ చోవా కోక్ సూయి పుట్టినరోజు పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాణిక్ హీలింగ్ సెంటర్ నిర్వాహకులు శుక్రవారం పట్టణంలోని నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యరగాని రామ కృష్ణ, పాలూరి అంజయ్య, పెండ్యాల కనకారావు, పానుగంటి రాజేష్, బొల్లం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపల్ కమీషనర్‌గా అవార్డు అందుకున్న కె.శ్రీనివాసరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 15 ప్రభాతవార్త**

79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ల చేతుల మీదు గా ఉత్తమ మున్సిపల్ కమీషనర్‌గా అవార్డ్ అందుకున్నారు. హుజూర్‌నగర్ పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా పట్టణ అభివృద్ధికి చేసిన కృషికి గాను ఆయనకు ఈ అవార్డ్ అందజేశారు. కమీషనర్ శ్రీనివాసరెడ్డికి అవార్డ్ రావడం పట్ల పలు పార్టీల నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ వైస్ చైర్మన్లు జక్కుల నాగేశ్వరరావు, కోతి సంపత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈసి సందీప్‌రెడ్డికు అభినందనలు



**మేళ్లచెరువు ఆగష్ట్ 15 ప్రభాతవార్త**

మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఈసిగా అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సుశీల,ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్‌నర్స్ సుధలకు శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ఉత్తమ అవార్డ్‌ల ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డ్ పొందిన ముగ్గురు మండల ఉద్యోగులను మండల స్పెషల్ ఆఫీసర్ సురావచల పద్మ, ఎంపిడివో ఖా జా అజ్గర్ అలీ,తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి,ఏపివో కన్నెకంటి శైలజతోపాటు పలువురు అధికారులు, అన్నిశాఖల సిబ్బంది అభినందించారు. హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటరామాపురంలో బహుమతుల ప్రదానోత్సవం



**మేళ్లచెరువు ఆగష్ట్ 15 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటరామాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తదుపరి విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక దాత బేత సైదిరెడ్డి రూ.6 వేల ఖర్చుతో విద్యార్థుల ందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు వల్లంగుంట రామకోటేశ్వరరావు,గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, హనుమంతరావు, జయంత్, రూప్లానాయక్, కొమ్ము శ్రీను,యశోద,సునిత,మీరాబితోపాటు స్కూల్ కమిటి సభ్యులు,గ్రామ పెద్దలు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఫలాలను పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : ఎమ్మెల్యే కోమటిరెడ్డి



మునుగోడు ఆగష్టు 15 ప్రభాత వార్త

స్వాతంత్ర ఫలాలను భావి తరాల పౌరులకు అందించాల్సి న కర్తవ్యం ప్రతి ఒక్కరి పైన ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.79 స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా మనకోసం మన దేశం కోసం పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేసిన విషయాని గుర్తుకు చేశారు. దేశ భవిష్యత్తు బాలలపైనే ఉందని బాలలను తీర్చిదిద్దాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు.ఈ స్వాతంత్ర దినోత్స వ వేడుకలకు నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ..



మునుగోడు, ఆగష్టు 15 ప్రభాత వార్త

స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా లయన్స్ క్లబ్ మండల శాఖ అధ్యక్షులు లయన్ నారబోయిన రవి మండలంలోని పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల ను బహుకరించారు.శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎనిమిది మంది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఈ సైకిళ్ల ద్వారా విద్యార్థులు తమ విద్యాబ్యాసాన్ని మరింత సులభంగా కొనసాగించగలుగుతారని, పాఠశాలకు రాకపోకలలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది," అని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అంబటి సత్తయ్య తదితరులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర వహించారు. సేవాభావాన్ని చాటిన లయన్స్ క్లబ్‌ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ పాలకూరి నర్సింహ, ఖజానాదారు లయన్ మిర్యాల వెంకటేశం, వైస్ ప్రెసిడెంట్స్ మిర్యాల వెంకటేశ్వర్లు, అనంత స్వామి గౌడ్, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ నారబోయిన సుధాకర్, లయన్ కుమార స్వామి, లయన్ మిర్యాల మధుకర్, లయన్ కొంగరి కృపానందం పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గట్టుప్పల్,15ఆగష్టు,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థులు,పోలీసులు,ప్రజా ప్రతినిధులు ,నాయకులు,గ్రామ ప్రజలతో కూడిన ర్యాలీలు తీశారు.అనంతరం మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డ్రగ్స్,గంజాయివంటి మాదక ద్రవ్యాల వినియోగం,సరఫరా చేసేవారెవరూ ఉపేక్షింపబడరని హెచ్చరించారు.అనంతరం ఎస్ఐ సంజీవరెడ్డిని చిన్నారి కలిసి స్వాతంత్ర్యదినోత్స వ శుభాకాంక్షలు తెలిపింది. తహసీల్దార్ కార్యాలయంలో కె.రాములు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలితమే మనకు స్వాతంత్ర్యం సిధించిందని,వారి త్యాగాలను స్మరించుకోవడమే నేటి ఉద్దేశమన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో అమృతదేవి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మహానుభావుల త్యాగం లేకపోతే నేడు మనకు స్వాతంత్ర్యం ఉండేదికాదని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కె.రాములు,ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి, ఎంఈవో అమృతదేవి,మాజీ జెడీన్పటిసి కర్నాటి వెంకటేశం,మాజీ సర్పంచ్ నామం జగన్నాథం, అవ్వారి గీత,విద్యార్థులు,( పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చండూరు రూరల్,15ఆగష్టు,ప్రభాతవార్త:

79వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బిజెపి కార్యాయం ముందు మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ అన్ని రంగాల్లో భారత్ అగ్రగామిగా వెలుగొందడానికి కృషి చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ దేశసేవలో ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకటేశం,అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీను,సామ వెంకట్‌రెడ్డి,తిరందాసు శ్రీను,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్, యువమోర్చా జిల్లా నాయకుకలు మాదగోని స్వామి,మన్నెం ప్రవీణ్,దోటి శివ,ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం,పల్లెగోని చంద్రమౌళి,కోశాధికారి మంచుకొండ సాగర్,బూత్ అధ్యక్షులు బోయపెల్లి కిరణ్,చిట్టిపోలు వెంకటేశం,గన్నవరం నాగరాజు,యువమోర్చా మున్సిపల్ నాయకులు భూతరాజు రామకృష్ణ,తాడిశెట్టి సాయి,గంజి వెంకటేష్, పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కొండమల్లేపల్లి,15ఆగష్టు,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంతోపాటు పరిసర ప్రాంత గ్రామాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన మువ్వన్నెల సంబరాలు స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వానికి చిరునామా భారతదేశం. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు, స్కూళ్లలో జాతీయ జెండా రెపరెలాడింది.వివిద కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో బాలరాజురెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్‌లో సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీర రమేష్‌తో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు.డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ విద్యాసాగర్ జాతీయ జెండా ఎగురవేశారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపిడివో బాలరాజురెడ్డి పంచాయతీ సెక్రటరీ డాకునాయక్‌తో కలిసి జాతీయపతాక ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.మండల కేంద్రంలోని రైతుసేవాసహకార సంఘంలో పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మెడికల్ ఆఫీసర్ ఉషారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మనందరి కార్యాలయంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మండల ప్రజానీకానికి 79వ స్వాతంత్ర్యదినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.వారి కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సభ్యుల సమక్షంలో సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య,ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్,కోశాధికారి కర్నాటి శ్రీనివాస్‌లతో కలిసి జాతీయజెండా ఆవిష్కరించారు. అదేవిదంగా వివిద గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు,పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దైదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి,గంధం సురేష్,కొడిదల వెంకటయ్య,నజీర్ మౌలానా,ఎంఏ ఖైసర్ ఖాన్,కోట్ల జగదీష్‌పటేల్,వివిద శాఖల అధికారులు,కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలోగల మార్కెట్‌యార్డులో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తుల రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,కుంభం చెన్నారెడ్డి,ఉప్పరబోయిన నరసింహ,షేక్ హైమద్,తలారి నరసింహ,మార్కెట్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో:

స్వాతంత్ర్యదినోత్స వాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ చండూరు



మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో జాతీయజెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్‌యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కలిమికొండ పారిజాత జనార్దన్,నల్లగంటి మల్లేశం,కారింగు రామ్మూర్తి,పున్న ధర్మేంధర్,భీమనపలిలన శేఖర్,కల్లెట్ల మారయ్య,పన్నాల లింగయ్య,మహిళా అధ్యక్షురాలు కారింగు పల్లవి,ఐతరాజు మల్లేష్,బెల్లంకొండ శేఖర్,మాస కృష్ణ,గజ్జెల కృష్ణారెడ్డి,ఇరిగి వెంకటేశం,శ్రీను,జున్ను, పాల్గొన్నారు.

భగత్‌సింగ్ నగర్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు భగత్‌సింగ్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కారింగు యాదయ్య, బంచ్చాల లింగయ్య, గంట శ్రీనివాస్, నీలకంఠం సైదులు,అనంతుల రామ స్వామి, వంశి,రవి,సాయి,గణేష్,రాఘవేందర్,శ్రీను,వెంకన్న,శివశంకర్, పాల్గొన్నారు.



## గీతా విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్‌లో గల గీతా విద్యాలయలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు భారీ ర్యాలీగా ఊరంతా నినాదాలతో మారుమ్రోగించారు.నాటి జాతీయ నాయకులను,వీరులను స్మరించుకుంటూ నినాదాలతో వారి త్యాగాలను కొనియాడారు.అనంతరం జాతీయ గీతాలకు అనుగుణంగా చక్కటి నృత్యప్రదర్శనలు,నాటికలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను కూడా విద్యార్థిని,విద్యార్థులు, ఉపాద్యాయిని,ఉపాద్యాయులు నిర్వహించుకున్నారు.ఉపాద్యాయులు స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ పోలోజు నరసింహాచారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటిపౌరులని,భావిభారత పౌరులుగా చిన్నారులమీద గొప్పదైన బాధ్యత ఉందని,నాటి జాతీయ నాయకులలాగా దేశంకోసం,సమాజంకోసం కష్టపడి చదివి దేశ అభివృద్ధిలో భాగం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాద్యాయులు కిరణ్‌కుమార్, రాజు, ఆంజనేయులు, షౌకత్ అలీ పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన చంద్రకళ

చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన నాగిళ్ల యాదయ్య అండాలు కుమార్తె వివాహానికి శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అబ్బనబోయిన అంజయ్యయాదవ్,మున్సిపల్ వాకర్స్ కమిటీ అధ్యక్షుడు డా.నాగిళ్ల నరసింహ,భూతరాజు పాండు,గంట శ్రీనివాస్,నల్ల చంద్రయ్యగౌడ్, నారబత్తుల విశ్వనాథం,సంఘపు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త*



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చిట్యాల లో ఘనంగా నిర్వహించు కున్నారు, వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహ సిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కృష్ణా నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో సిఐ నాగరాజు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జయలక్ష్మి, మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి అమిత్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ దిమ్మవద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ దిమ్మవద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు, వివిధ యువజన సంఘాల దిమ్మెల వద్ద ఆయా సంఘాల బాధ్యులు జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, డిసీసీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మానుగోని ఆంజనేయులు గౌడ్, కూరెళ్ళ లింగస్వామి ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త*



చిట్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వాసా విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, బుస్సా శ్రీనివాస్, వాస రామ్మోహన్, కలకుంట్ల రవి, బెలిదె సత్యనారాయణ, ఇమ్మడి వెంకన్న, ప్రొద్దుటూరు హరిశంకర్, బుద్ధ కృష్ణమూర్తి, జగిని వెంకన్న, ప్రొద్దుటూరు కిరణ్ కుమార్, వాస రమేష్, షీలా సత్యనారాయణ, గజ్జల భాస్కర్, వనమా ప్రవీణ్, పోలా నవీన్, ప్రొద్దుటూరు రాజ శంకర్, బోనాల లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు బెలిదె నర్మద, పందిరి గీత, వాసా రాజేశ్వరి, వనమా హైమా అరుంధతి, వాసా రాధ, బోనాల పద్మ, చందా నాగలక్ష్మి, బుద్ధ విమల, ప్రొద్దుటూరు కల్పన, వాసా జ్యోతి పోల దనమ్మ తదితరులున్నారు.

## డిండిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**డిండి, ఆగస్టు 15, ప్రభాతవార్త,** మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శిరీష, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ, మండల తహశీల్దార్ కార్యాలయంలో హనుమంతు శ్రీనివాస్ గౌడ్, రైతు వేదిక వద్ద ఏ ఓ రెహన, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, వెటర్నరీ హాస్పిటల్ వద్ద డాక్టర్ వెంకటేష్, పారిశ్రామిక శిక్షణ కేంద్రం వద్ద ప్రిన్సిపల్ రాధాకృష్ణ , చైతన్య యువజన సంఘం వద్ద ఖయ్యూం, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రామారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, కస్తూర్బా పాఠశాల వద్ద ఎస్వోచ్ఓ లక్ష్మి, ఎస్సీ బాలుర హాస్టల్ బీసీ హాస్టల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి జంగయ్య, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### పలు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 15** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు, మున్సిపాలిటీ కార్యాలయంలో, ఐసిడిఎస్, కార్యాలయంలో, ఎంపీడీవో, కార్యాలయంలో,



తహసిల్దార్, కార్యాలయంలో, లారీ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించిన, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక మంది త్యాగధనుల ఫలమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జరుపుకుంటున్నాం, నేడు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంచేపడుతున్నాం, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పేదవారికి అందిస్తున్నాం, మహిళ పక్షపాతిగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది, ఈ నియోజకవర్గ ప్రజలకూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సి పాలిటీ చైర్మన్ చౌగోనీ రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ వెంకటేశ్వర రావు, వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కట్టంగూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త,*

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన



ప్రకాష్ రావు, మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ అల్బర్ట్, పోలీస్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్, పిఏసిఎస్ కార్యాలయంలో బండ మల్లారెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఎఓ గిరిప్రసాద్, ఉన్నతపాఠశాలలో హెచ్ఎం, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కెజిబివిలో ప్రత్యేకాధికారిణి ఎం.నీలాంబరి, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నరేష్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, గిర్దావర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఎంపిఓ కె.స్వరూపా రాణి, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కె. రాంమోహన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దోరెపల్లి పద్మ, సంఘబంధం మండల అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ, పోలీస్ సిబ్బంది, మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని ఝాన్సీ నర్సింహగౌడ్, నాయకులు మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్యగౌడ్, బుచ్చాల వెంకన్న, మర్రి రాజరత్నం, పోగుల చంద్రయ్య, గాదగోని వెంకన్నగౌడ్, గోశిక అంజన్ కుమార్, కొంపెల్లి సైదులు, కానుగు శ్రీను, చెరుకు శ్రీను, ముశం ఉమేష్, ఐతగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనగా, ఆయా గ్రామపంచాయతీలలో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు.

## కొండ చిన్న లింగయ్య మృతదేహానికి నివాళులర్పించిన దైద రవీందర్



**నకిరేకల్ ప్రభాతవార్త ఆగస్టు 15** శుక్రవారం రోజు నకిరేకల్ మున్సి పాలిటీ 16 వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండ శంకర్ గౌడ్ తండ్రి అయిన కొండ చిన్న లింగయ్య గౌడ్ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు




## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నకిరేకల్ ప్రభాతవార్త ఆగస్టు 15*



శుక్రవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణం లోని మెయిన్ సెంటర్ నందు, మున్సిపాలిటీ కార్యాలయంలో, ,దిదీళీ కార్యాలయంలో, లీశిదీవీ కార్యాలయంలో, లీళివీ కార్యాలయంలో, లారీ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :అనేక మంది త్యాగధనుల ఫలమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జరుపుకుంటున్నాం..నేడు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నాంనూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పేదవారికి అందిస్తున్నాం..మహిళ పక్షపాతిగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది..ఈ నియోజకవర్గ ప్రజలకూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్త .మంజుల. మాధవరెడ్డి .స్థానిక మున్సిపాలిటీ చైర్మన్. రజిత. శ్రీనివాస్. అధికారులు స్థానిక కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బండారు మహేష్ గౌడ్ కి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



**శాలిగౌరారం ప్రభాతవార్త ఆగస్టు 15** శాలిగౌరారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు మహేష్ గౌడ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి అంతిమ యాత్రలో పాల్గొన్న డా.గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో శాలిగౌరారం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థులకు షూ, సాక్స్ అందచేత



**చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామం లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు షూ, సాక్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, కృష్ణ, ఉపేందర్, శ్రీకృష్ణ యువజన సంఘం అధ్యక్షులు చొప్పరి లింగస్వామి, ఉపాధ్యక్షుడు రెముదాల నర్సింహ్మా, మల్లెబోయిన మల్లేష్, ఎడ్ల రాంప్రసాద్, మైల మల్లేష్, చొప్పరి కుమార్ తదితరులున్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

*నల్గొండ టౌన్ ఆగస్టు 15, ప్రభాతవార్త:*

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల సేవలను, త్యాగాలను కంచర్ల భూపాల్ రెడ్డి గారు గుర్తు చేసుకున్నారు.ఇటీవల విశాఖపట్నంలో జరిగిన యోగ కార్యక్రమంలో బహుమతులు గెల్చుకున్న చిన్నారులను ఈ సందర్భంగా నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, సిరిగిరి వెంకట్ రెడ్డి, కౌకూరి వీరాచారి, యోగ మాస్టర్ నిరసనమెట్ల



నాగార్జున, చింతపల్లి రాజిరెడ్డి, మెరుగు గోపి, రేగట్టే మహేందర్ రెడ్డి, మెందు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లెల్ల భూపతి రెడ్డి, బీపంగి కిరణ్, శ్రీపాద కృష్ణమాచారి, అలుగుబెల్లి కిరణ్ కుమార్ రెడ్డి, మందడి శేఖర్ రెడ్డి ప్రశాంతి, రమ్య, స్వాతి తుమ్మల యువన తదితరులు పాల్గొనారు..

## సీఎం, మంత్రి కోమటిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి

*ఆగస్టు 15 ప్రభాతవార్త తిప్పర్తి*



డిసిసిబి పిఎసిఎస్ పాలకవర్గం పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులతో కలిసి స్వీట్లు పంచారు అంతకుముందు పిఎసిఎస్ ముందు స్వాతంత్ర దినోత్సవం వేడుకలు స్థానిక నాయకులు రైతులు సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి. తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. మాజీ సర్పంచులు. గుండా సత్యనారాయణ. జాకెట్ మోష. రొట్టెల రమేష్. ఆదిమూలం ప్రశాంత్. మాజీ ఎంపీటీసీలు. పల్లె ఎల్లయ్య. కిన్నెరఅంజయ్య. జిల్లా ప్రకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండమల్ల మనోహర్ నలపరాజు శ్రీనివాస్. కుక్కల రమేష్ రెడ్డి. గుండు శ్రీనివాస్. బద్దం సైదులు. బత్తుల సోమరాజ్. వంగూరు గిరి. జాకెటి భాస్కర్. లవ్ శెట్టి లక్ష్మణ్. గుండెబోయిన సైదులు. మమ్మద్ బాబర్. మమ్మద్ నదీమ్ మహ్మద్ రాగి బాలు.గౌస్ బాషా. వంగూరి బన్నీ.సన్నీ. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*చింతపల్లి ఆగస్టు 15ప్రభాత వార్త :*



మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలతోబాటు వివిధ గ్రామాలలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రమాకాంత్ శర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మూర్తి, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో సుజాత, ఎంఈఓ కార్యాలయం ముందు ఎంఈఓ అంజయ్య, కోపరేట్ బ్యాంకు ముందు చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు డాక్టర్ శ్రీదేవి, రైతు వేదిక నందు ఏఓ శ్రావణ కుమారి, ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిడిపిఓ సక్కుబాయి, వెటర్నరీ హాస్పిటల్ ముందు డాక్టర్ భాను కిరణ్,జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అలంకరణ పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది. పట్టణ ప్రముఖులు, పలు పార్టీల నేతలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. మరోవైపు స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాలు, కుల,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## సాయి సన్నిధిలో లక్ష గాజుల పూజ మహోత్సవం

*చింతపల్లి ఆగస్టు 14ప్రభాత వార్త :*



మండల కేంద్రంలోని శిరిడి సాయినాథుని దేవాలయంలో శుక్రవారం లక్ష గాజుల పూజ మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఉదయం 10 గంటల నుండి సామూహిక కుంకు మార్చన, లక్ష గాజుల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రేణుక రాజేశ్వరి పీఠాధిపతి మేలురి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ గీతం ఆలపించారు. ప్రతి ఏడాది మాదిరిగానే తివర్ణ పతాకంతో సాయినాథునికి ప్రత్యేక అలంకరణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

*తిప్పర్తి ఆగస్టు 15 ప్రభాత వార్త*

స్వాతంత్ర దినోత్సవం వేడుకలను తిప్పర్తి లో వైభవంగా జరుపుకున్నారు శుక్రవారం తిప్పర్తిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వాడవాడల మువ్వన్నెల జెండా ఎగరవేశారు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు పార్టీలు సంఘాలు కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు తిప్పర్తి తాసిల్దార్ రామకృష్ణ తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ శంకర్ సిబ్బందితో కలిసి మువ్వెనుల జెండా ఎగరవేశారు. ఈ వేడుకలు ఆయా శాఖల అధికారులు సిబ్బంది పలు పార్టీ నేతలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు మరోవైపు స్వచ్ఛంద సంఘాలు యువజన సంఘాలు కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు



# నల్లగొండ వార్త

## నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)జి.రమేష్ కి మహోన్నత సేవా పథకం


*నల్గొండ ప్రభాతవార్త ఆగస్టు 15*



79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ చేతుల మీదుగా మహోన్నత సేవా పథకం అందుకున్న నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ జి.రమేష్..1991 సంవత్సరంలో ఎస్ఐగా ఎంపికై 35 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, తాండూరు, వరంగల్,నిజామాబాద్,ఇంటెలిజెన్స్ విభాగాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ నల్గొండ జిల్లాకు డీఎస్పీగా బదిలీ పై వచ్చి స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా విధులు నిర్వర్తిస్తూ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది విధులు నిర్వర్తిస్తూ విధినిర్వాహణలో ఇతను చేసిన సేవలను గుర్తించి మహోన్నత సేవా పథకానికి ఎంపిక కావడం జరిగింది.

## బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**డిండి,ఆగస్టు 15, ప్రభాతవార్త,** నల్గొండ జిల్లా డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం డిండి మండలం సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు, శ్రీపతి బొడ్డయ్య, సురేందర్ రావు లను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేయడం జరిగిందని, ,ఈ కుట్రలు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యంను దెబ్బతియలేవని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాలలో అభివృద్ధి చేయకుండా దాడులకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం దారుణ మన్నారు. ఎన్ని దాడులు చేసిన వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:** హాలియా మున్సిపాలిటీకి చెందిన చిట్టిప్రోలు కర్ణసాగర్ శ్రీదేవి కుమార్తె శ్రీలేఖ షణ్ముఖ మురళిను నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాకునూరి నారాయణ గౌడ్, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, చిట్టిప్రోలు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో మరోసారి బయటపడ్డ డొల్లతనం

### కార్మికుల భద్రత గాలికి!
### గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భువనగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో మరోసారి పరిశ్రమల్లో భద్రత డొల్లతనం బయటపడింది. మరో నిండు ప్రాణం బలైన సంఘటన యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ఎక్స్ క్లూజివ్ కంపెనీ లోచోటుచేసుకుంది. మంగళవారం జరిగిన ప్రమాదంలో సదానందం అనే కార్మికుడు ప్రాణాలు కోల్పోయారు.జిల్లాలోని పరిశ్రమల్లో భద్రత, కాలుష్యం వంటిఅంశాలపై సంబంధిత శాఖలు పూర్తినిరక్ష్యంగా వ్యవ హరిస్తున్నా యనే ఆరోపణలు వెల్లువెత్తాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు మొగ్గ చూపుతున్నారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో ని పరిశ్రమల్లోతరచూ చోటు చేసు కుంటున్న ప్రమాదాల నేపథ్యంలో పరిశ్రమల్లోని భద్రత డొల్లతనం బయట పడుతోంది. పరిశ్రమలపై ఫ్యాక్టరీస్ ఇన్స్ స్పెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి, ఇతర శాఖల పర్యవేక్షణకొరవడిందనే విమర్శలున్నాయి. పరిశ్రమల స్థాపనకు, కార్మికురక్షణకు, భద్రతకు తామేదో చేస్తున్నట్లుగా హైపర్ కమిటీ హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో తిరిగి ఇటువంటి పునరావృతం కాకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టలేక పోతున్నారని సర్వత్ర విమర్శలు వెలు వెత్తుతున్నాయి .జిల్లాలోని పోచంపల్లి ,చౌటుప్పల్ ,బీబీనగర్ ,బొమ్మల రామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, మోటకొండూరు, భువనగిరి తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు విస్తరించి ఉన్నాయి. ఆలేరు ,భువనగిరి నియోజకవర్గాల






పరిసరాల్లో సుమారు 30 వేల మందికి పైగాకార్మికులు వివిధ పరిశ్రమల, అనుబంధ పరిశ్రమలలోపనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల ఆధారపడి పరోక్షంగామరో 50 వేల మంది కార్మికుల జీవనం సాగిస్తున్నారు. రాజధానికి సమీపంలోని బీబీనగర్ ,పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల పరిధిలో రసాయన పరిశ్రమలతో పాటు వాటిఅనుబంధ సంస్థల ఉత్పత్తికిసంబంధించి దాదాపు 350 చిన్న, పెద్ద తరహా పరిశ్రమలుఉన్నాయి. సాంకేతిక కారణాలతో పాటు మానవ తప్పిదాలతోఆయా పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ప్రమాదాల నియంత్రణ, కార్మికుల భద్రతను అధికారులు, పరిశ్రమల యాజ మాన్యాలు గాలికి వదిలేసినట్లుగా ఆరోపణ లున్నాయి. ఇండస్ట్రియల్ సేఫ్టీ నిపుణులు చెబుతున్నది ఏమిటంటే....జిల్లాలోని రసాయన, ఫార్మా యూనిట్లలో ఫైర్ అండ్గ్యాస్ డిటెక్షన్ సిస్టమ్స్ అనివార్యం.అయితే చాలా చోట్ల ఇవి పనిచేయవు లేదా అస్లోఉండవు.కార్మికులకు ఏడాదికి కనీసం రెండు సార్లు సేఫ్టీ ట్రైనింగ్ఇవ్వాలి.ఫ్యాక్టరీస్ యాక్ట్ 1948 ప్రకారం ప్రతి పరిశ్రమలో భద్రతాప్రమాణాలు పాటించాలి.ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారంకాలుష్య నియంత్రణ తప్పనిసరి. కానీ అమలులో తీరిక లేని నిరక్ష్యం.ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న సంఘటనలు.. ఆగస్టు 12, 2025 న యాదగిరిగు ట్టండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ బాయిలర్స్టిమ్ పేలి ఓ వ్యక్తి చనిపోయారు. ఏప్రిల్ 29న మోట కొండూరు మండలంలోని ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు చనిపోగా, మరోఐదుగురు గాయపడ్డారు. జనవరి 4నయాదగిరిగుట్ట మండలం పెద్దకందు కూరులోని ప్రీమిర్ ఎక్స్ ప్లోజివ్ ఒకరు మృతి చెందంతోపాటు పలువురు గాయపడ్డారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెంలో ఓ పరిశ్రమలోరియాక్టర్ పేలి ఒకరు మృతి చెందారు .గతంలో బీబీనగర్ మండలం లోని నెమరగొమ్ముల వద్ద ఉన్న ఓకంపెనీలో రియాక్టర్లు పేలి ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు.గతేడాది చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ పరిధిలోని నైలీ గోకంపెనీలో బాయిలర్ పేలి ఓ కార్మికులు మృత్యువాత పడ్డాడు.చౌటుప్పల్ మండలం కొయ్యల కాగూడెంలో ఎస్వీ ల్యాబ్లో రియాక్టర్ మపేలి ఇద్దరు కార్మికులు చనిపోయారు. గత సంవత్సరం జూలై నెలలో చౌటుప్పల్ మండలం లోని దండు మల్కాపురం లోని ఓపరిశ్రమలో రసాయనాల లీకేజీతో11 మంది అస్వస్తతకు గురయ్యారు. వరుస ప్రమాదాలతో కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్న అప్రమత్తం కావాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిరక్ష్య ధోరణి నుంచి మేలుకొనడం లేదని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి

## పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ:

*ఆత్మకూరు (ఎం), ఆగస్టు 15 ప్రభాతవార్త:*

శ్రీ సాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం పేదప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ సాయి సేవాసమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి ౖ చందర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు, ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం, ప్రత్యేకంగా తయారు చేసిన నిత్యావసర వస్తువులను 50 మందికి వారి చేతుల మీదుగా పంపిణీ చేసి అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం



సుభిక్షంగా ఉందని, అడగక ముందే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్కే దక్కు తుందన్నారు. ప్రజలంతా కేసీఆర్ పాలననే కోరు కుంటున్నా రన్నారు. అధికారాన్ని చేజిక్కిం చేందుకు అలవి కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. పూర్తి స్థాయిలో రైతు భరోసా, రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్మికులు, ఆటో కార్మికుల పరిస్థితి చాలా దీన వ్యవస్థలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, మోసపూరిత హామీలను ప్రతి కార్యకర్త ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్రెడ్డి, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, గనగాని మాధవి మల్లేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోర వెంకన్న, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు శంతన్, కూరెళ్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు స్వామి గౌడ్, అశోక్, ఎలగందుల విజయ్, యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, నాతి రాజు, గట్టు శంకర్, కొమ్మరాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఏర్పాటు చేయని సిబ్బంది

### ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక నేతలు

**రామన్నపేట, ఆగస్టు ప్రభాతవార్త** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీ.డీ.వో కార్యాలయ ఆవరణలో ఉన్న స్త్రీ శక్తి ఉపాధి హామీ భవనం ఎదుట సంబంధిత సిబ్బంది జాతీయ జెండాను ఏర్పాటు చేయకపోవడంతో స్థానిక నేతలు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నో సంవత్సరాల నుండి స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ప్రస్తుత సిబ్బంది, అధికారుల నిరక్ష్యంతో కనీసం జెండాను ఏర్పాటు చేయలేదని, ఈ సందర్భంగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు






## రెండు బైక్‌లు ఢీ : ఒకరు మృతి

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 15 ప్రభాతవార్త:*



ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొని ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో వ్యక్తికి కాలు విరిగి తీవ్ర గాయాలైనట్లు సీఐ హనుమంతు తెలిపారు. ఈ ఘటన ఆత్మకూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కట్టెకోల ప్రభాకర్(50) తన భార్య రేణుకతో కలిసి టీవీఎస్ బైక్‌పై ఆత్మకూరుకు వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన చుంచు మహేష్ ఆత్మకూరు లో పని ముగించుకొని తిరిగి బైక్‌పై వెళ్తూ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం సమీపంలో ఎదురెదురుగా గురువారం సాయంత్రం ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కట్టెకోల ప్రభాకర్ అక్కడకక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ చుంచు మహేష్ కు కాలు విరగడంతో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతి చెందిన కట్టెకోల ప్రభాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని భార్య రేణుక ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హనుమంతు శుక్రవారం తెలిపారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

*భువనగిరి రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :*



విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణ కేంద్రం లోని బహార్ పేటలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బహార్ పేటకు చెందిన కమ్మ ఉదయ్ కిరణ్ (24) పట్టణంలో బోనాల పండుగను పురస్కరించుకొని గురువారం ఫ్లెక్సీలు కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి షాక్ కు గురై తీవ్ర గాయాలు కాగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందగా శుక్రవారం మృతుడి తండ్రి కమ్మ వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*రామన్నపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త*

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి జి .సబిత జాతీయ జెండాను ఆవిష్కరించిగా, ప్రిన్సిపల్ అండ్ అడ షనల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎస్ .శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ లాల్ బహుదూర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రాములు జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట డాక్టర్ మాధవాచారి, విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలోని ఏ.డీ.ఈ కార్యాలయం ఎదుట ఏ .డి .ఈ కట్ట శ్రీకాంత్, ఏ. ఈ కార్యాలయం ఎదుట ఏ.ఈ కోటేశ్వరరావు లో జాతీయ జెండాను ఎగురవేశారు.గ్రామ పంచాయతీ ఆవరణలో జూనియర్ అసిస్టెంట్ అనురాధ జెండాను ఎగురవేశారు. అలాగే సుభాష్ సెంటర్లో సుభాష్ విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగరవేశారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వాడవాడలా మువ్వనెల రెపరెపలు..

**మిర్యాలగూడ, ఆగస్టు 15 ప్రభాతవార్త**

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ నియోజక వర్గం వ్యాప్తంగా ఘనంగా జరిగాయిఅన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను అవిష్కరణ చేసి ప్రజలు జాతీయ గీతాన్ని అలపించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) క్యాంపు కార్యాలయంతో పాటు రాజీవ్‌భవన్‌లో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి జాతీయ జెండా అవిష్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మిర్యాలగూడ డివిజన్ అభివృద్ధి గురించిప్రజలకు వివరించి ఎమ్మెల్యే బిఎల్ఆర్‌తో కలిసి ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల ఉద్యోగ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయ సింహారెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, తహశీల్దార్ సురేష్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్, అర్ఐలు రామకృష్ణ, సత్య నారాయణ, కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జీ గోదాల జానకీరామ్‌రెడ్డి, బొంగరాల మధు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ డిఇ సిహెచ్ నాగయ్య, కార్యాలయ సూపరింటెండ్ పి.కరుణాకర్‌రావు, అర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరలక్ష్మి, ఎఇలు వీరాంచు, అహ్మద్‌మునీసా, ఎపిఎంలు దిలీప్‌కుమార్, నిజామొద్దీన్, ఎపిఓ కళావతి, టిఎలు రేణుక, పురుషోత్తం, సిసిలు హైమావతి, పిచ్చమ్మ, సిబ్బంది ఫేరోజ్, పోశయ్య, మణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో మిర్యాలగూడ షెడ్యూల్‌కులాల సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సంఘం అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్ మాట్లాడుతూవారాయి పాలన నిర్బంధంలో మగ్గుతున్న భారతీయులకు స్వేచ్ఛ వాయువులను అందించేందుకు రక్తతర్పణం ఇచ్చిన భారతీయ స్వాతంత్రసమరయోధులు, వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్, సంఘం గౌరవాధ్యక్షులు చిన్నపంగు గోపయ్య, సంఘం సీనియర్ నాయకులు కోడిరెక్క మట్టయ్య, మాజీ అధ్యక్షులు ఎడ్విన్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, అర్టీసి ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దైద వెంకటరత్నం. రిటైర్డ్ తహశీల్దార్లు మంగయ్య, దైద నాగయ్య, మహిళా నాయకురాలు పెరుమాళ్ల ధనమ్మ, చిత్రం ఉమ, పేరందాసు, వేణు, బాలస్వామి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

**బిఎల్అర్ బ్రదర్స్ అధ్వర్యంలో విద్యా కానుక:**

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ హైస్కూల్‌లో ప్రతి ఏడాది బిఎల్అర్ బ్రదర్స్ అధ్వర్యంలో పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన ఇందుమతి, సరిత, శిరీషలకు రూ.10వేల చొప్పున అందజేసినట్లు మండల సీనియర్ నాయకులు నూదిరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, నాయకులు కంచగంట్ల లింగయ్యయాదవ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మచ్చా వెంకన్న, బలరాంనాయక్, మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు బ్యాగులు అందజేత:**







79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు స్వర్గీయ బండ్ల అయోధ్యరామయ్య జ్ఞాపకార్థం అయన సతీమణి బండ్ల అనసూర్యమ్మ రూ.15వేల విలువ గల స్కూల్ బ్యాగులను అందజేశారు. అనంతరం మైలపల్లి వెంకటేశ్వర్లు తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం 5వ తరగతి విద్యార్థులకు రూ.1500 విలువ గల ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మట్టిపల్లి సతీష్, పురం ఉపేందర్, కొండా సతీష్, నాగస్వామిలు తమవంతు సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపిపి చైర్మన్ చంద్రమ్మ, ప్రధానోపాధ్యాయులు డి.కోట్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి జగదీష్, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, కవిత, అంగన్‌వాడీ టీచర్లు జంగా మల్లేశ్వరి, ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



## కులమతాలకతీతంగా ఐక్యత చాటుదాం

**మిర్యాలగూడ. ఆగస్టు 15 ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో హిందూ ముస్లింలు కులమతాలకతీతంగా ఐక్యత చాటుదామని 47వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి ఎం ఏ అబ్దుల్ అలీం అన్నారు. శుక్రవారం ఇస్లాంపురం కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఎల్లవేళలా ఇస్లాంపుర వార్డు ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటు న్నట్లు తెలిపారు. అనంతరం వార్డు పరిధిలో ఉన్న సీనియర్ సిటిజెన్స్ కి సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతాలాపన సభ్యులకు ఘన సన్మానం.

**త్రిపురారం. ప్రభాతవార్త:**



అణువణువున దేశభక్తిని చాటే సంకల్పంతో మండల కేంద్రంలో చేపట్టిన నిత్య జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమని రైతుబంధు మండల కమిటీ మాజీ అధ్యక్షులు అనుముల శ్యాం సుందర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో గీతాలాపన సభ్యులను అభినందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సంపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించే వినూత్న కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ప్రథమంగా చేపట్టిన జనగణమన గీతాలాపన సభ్యులు బైరం శ్రీనివాస్, నగిరి వెంకన్న, అనుముల శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మజ్జిగ పు వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, రఫీ, నాగయ్య, గిరి, మల్లికార్జున్, మాధవరావు, ఆదినారాయణ, దస్తగిరి, మన్సూర్ అలీ, అంజయ్య తదితరులున్నారు.

## అవార్డు బాధ్యతలు పెంచింది.

**త్రిపురారం. ప్రభాతవార్త:**

రెవెన్యూ శాఖలో ప్రజలకు మెరుగైన ఉత్తమ సేవలు అందించిన తనకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డివిజన్ స్థాయి అవార్డు రావడం సంతోషకరమని అవార్డు గ్రహీత తుమురుగోటి కల్పన అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్ రాజులు చేతుల మీదుగా ఈ ఏడాది ఉత్తమ రెవెన్యూ ఉద్యోగిగా సేవలందించినందుకు గాను ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో రెవెన్యూ సేవలను నిబద్ధతతో అందించిన తనకు అవార్డు రావడం సంతోషకరమని, అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. అవార్డు గ్రహీత కల్పనను తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష లతోపాటు కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రిపురారం. ప్రభాతవార్త:**

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, విద్యా, వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు భారత దేశ స్వాతంత్ర సము పార్జనలలో ఎం దరో అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ భారత దేశ సమగ్రత, సమైక్యతలకు యువత పాటుపడి లౌకికవాద స్ఫూర్తితో పని చేయాలన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గాజుల ప్రమీల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కై గూ రి నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్, పెద్ద దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక స్థానిక విద్యుత్ కేంద్రంలో ఏఈ అ దావత్ బాలు, కంప సాగర్



కృషి విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ రాజ్ కుమార్, వ్యవసాయ పరిశోధన స్థానంలో డాక్టర్ లింగయ్య, మండల పశు వైద్య కేంద్రంలో డాక్టర్ చందూరి నాగేంద్ర, అంజన పల్లి పశువైద్య కేంద్రంలో డాక్టర్ సంకల మద్ది శశికళ, స్త్రీ శక్తి భవనంలో ఏపిఎం కానూరి నాగేందర్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎంపీఓ కోడి రెక్క రాజేందర్ లతో పాటు ఆయాసంస్థల్లో పనిచేసే ఇతర ఉద్యోగులు, విద్యాసంస్థల్లో ఆయా సంస్థల అధిపతులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భరత మాత స్వేచ్ఛ స్వాతంత్రాలను పొందిన రోజు

**మాడుగులపల్లి, ఆగస్టు 15ప్రభాత వార్త** భరత మాత, పరాయి పాలన నుంచి విముక్తి పొంది, స్వేచ్ఛ, స్వాతంత్రాలను పొందినరోజు, త్రివర్ణ జెండా ఆకాశంలో రేపరేపలాడిన రోజు, 200 సంవత్సరాలపాటు పరాయి పాలనలో మగ్గి, దాస్య శృంకాలాలను తెంచి స్వేచ్ఛ వాయువును పీల్చిన రోజు ఈ ఆగస్టు 15, 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఉన్న, కల్వలపాలెం, చెరుకుపల్లి, పూసల పాడు, పాములపాడు, మొదలగు పాఠశాలల్లో, మండల రక్షకభట నిలయం, గ్రామ పంచాయితీ కార్యాలయం, అమ్మ ఒడి స్వచ్ఛంద సంస్థ లలో, ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధులను స్మరించు కొని, జాతీయ జెండా ను ఎగుర వేసి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. స్థానిక పోలీస్ కార్యాలయం లో, ఎస్ ఐ క్రిష్ణయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయం లో, కార్యదర్శి ఖాసీం, పూసలపాడు లో కార్యదర్శి రేమిడాలా సునీత, అమ్మ ఒడి యువజన సంఘం ఆధ్వర్యంలో చిట్యాల శంకర్, పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించి చిన్నారులకు, స్వీట్లు, బహుమతులను అందచేశారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల,ఆగస్టు 15, ప్రభాతవార్త:**
నేరేడుచర్ల పట్టణము మండలంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలు కార్యాలయాలు, పాఠశాలల ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పలు పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను పట్టుకొని పట్టణ పురవీధులలో భారత్‌మాతకిజై అంటూ నినాదాలు చేస్తూ తిరిగారు.పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.మండల రెవిన్యూ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సురిగిసైదులు, ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వి. మోహన్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అశోక్‌రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవిందర్, వ్యవసాయ కార్యాలయం లో ఏఓ జావిద్, విద్యుత్‌శాఖ కార్యాలయంలోఏఈ రవివర్మ, వాసవీక్లబ్ అధ్యక్షుడు సుమంత్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ భానునాయక్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,శ్రీవాణి



ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ కొణతం సీతారామరెడ్డి, ప్రగతి విద్యాలయంలో రెస్పాండెంట్ కొప్పుల రంగారెడ్డి, పినాకిల్ పాఠశాలలో ప్రిన్సిపల్ షేక్ మదార్, అంజలి స్కూల్లో సైదిరెడ్డి, కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చల్ల వెంకటేశ్వరరావు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా కార్యక్రమాలలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు చందమళ్ల జయబాబు,బచ్చలకూరి ప్రకాశ్, మాజీ సర్పంచ్ లు కొణతం సత్యనారాయణ రెడ్డి,ఆకారపు వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, సీపీఐ జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు, బిజేపీ పట్టణాధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, ఎంపీడీఓ సోససుందర్‌రెడ్డి,డీటీ మోనిక, మార్కెట్ కార్యదర్శి సన్నీ, వాసవీ క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి.కొత్తా లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాస్,మాశెట్టి సైదయ్యలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు

**హుజూర్‌నగర్ టౌన్,ఆగస్టు 15,ప్రభాతవార్త:**



తెలంగాణ అమరుడు దివంగత కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్లో కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కార్పెంటర్ యూనియన్ నాయకులు, బిసి సంక్షేమ సంఘ నాయకులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన దివంగత శ్రీకాంత్‌చారి జయంతి నిర్వహించడం తెలంగాణ ఉద్యమానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. కాసోజు శ్రీకాంతచారి ఆశయ సాధన కు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ గౌరవాధ్యక్షులు, బీసీ సంఘం నాయకులు చేకూరి నరసింహాచారి,అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి,ప్రధాన కార్యదర్శి ఉపేంద్రచారి, కోశాధికారి రాగి రాజశేఖర్, నాయకులు శ్రవణ్ చారి,నాగాచారి,విజయ్ చారి, శ్రీకాకుళ బ్రహ్మచారి, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంబాబు, బీసీ సంఘ పట్టణ కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, కొట్టు శేఖర్, చికూరి అశోక్,ఎరగాని గురుస్వామి,ఆలవ వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, రాములు, ఒట్టికూటి శ్రీనివాస్ గౌడ్, మేకల సైదయ్య, ఉప్పల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ

**హుజూర్‌నగర్ రూరల్ ,ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు.అదేవిధంగా భారతదేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవన్ని పురస్కరించుకొని దేవాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, యరగాని నాగరాజు,సురభి సైదులు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, వెంకన్న, ఎలమంచమ్మ,అనిత, శ్రావ్య, రాధిక, యమునా, అనసూర్యమ్మ ,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేత

**నేరేడుచర్ల ,ఆగస్టు 15, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, గత పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతిని శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి రూ.7వేలు వెచ్చించి క్రీడాకారులకు బహుమతులు, గత పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నాగమణి రూ. 25వేలు నగదు, మోమెంటోలను అందజేశారు. పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి పాఠశాలలో 8 నుండి 10వ తరగతులలో ప్రదమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏపీపీసీ చైర్మన్ ఇంజమూరి శ్రావణి,మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, సీపీఐ నాయకుడు ధూళిపాల ధనుంజయ నాయుడు,చిలకరాజు శ్రీను, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు,రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వరరావు, నర్సింహారావు, మాధవి,జానయ్య, భానుమతి,యాదగిరి, శ్రీనివాసరావు, సరస్వతి, వినోద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**హుజూర్‌నగర్ క్రైమ్ ఆగస్టు 15 ప్రభాతవార్త:**



పట్టణంలోని న్యాయస్థాన ఆవరణ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరీనా మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల అవిరళ కృషి వలన మనమంతా నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, వారందరినీ మనం స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్, జుట్టుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి భారత స్వాతంత్రం

**హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి భారత స్వాతంత్ర్యమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ఎం జహూర్ ఆలం అధ్యక్షతన నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పోరాటం జరిగిందన్నారు.ఎందరో అమరుల ఆత్మార్పణ పోరాటాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు దేశ అభివృద్ధికి పునాది రాళ్లుగా నిలిచాయని అన్నారు .నేటి విద్యార్థి, యువతరం హక్కులను, బాధ్యతల ను సమన్వయం చేసుకుంటూ దేశ ప్రగతికి దోహద పడాలని కోరారు. గత మార్చిలో ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పరీక్షలో అమరవరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ కావడం తో పాటు, గణిత శాస్త్రంలో 5 గురు విద్యార్థిని విద్యార్థులు వందకు వంద మార్కులు సాధించడం కోసం కృషిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల అభినందించారు .ఈ సందర్భంగా గణిత శాస్త్రం ఉపాధ్యాయులు భూక్య శ్రీనును శాలువతో సత్కరించారు. అనంతరం పంద్రాగస్టు ను పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరవరం పిఎసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కాసింబి ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొప్పుల రోశిరెడ్డి , ఉపాధ్యాయులు వీరనారాయణ, చిరంజీవి, యాదగిరి, శ్రీను ,సుధీర్ రావు, కవిత , వేణు, బ్రహ్మచారి, బాల, సైదులు ,అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల కృషితోనే పెరిగిన విద్యార్థుల సంఖ్య

**జిల్లా ఇంటర్ బోర్డ్ విద్యార్థికారి భానునాయక్**

**నేరేడుచర్ల,ఆగస్టు 15,ప్రభాతవార్త :**




నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకుల కృషి పట్టుదలతోనే విద్యార్థుల సంఖ్య పెరిగిందని జిల్లా ఇంటర్ బోర్ట్ విద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ భానునాయక్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్స వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు. రెగ్యులర్గా కళాశాలకు వస్తేనే చదువుపై పట్టు సాధించవచ్చన్నారు.వచ్చే సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. గతంలో మ్యాథ్స్ లెక్చరర్గా పని చేసి రిటైర్డ్ అయిన రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ప్రతి గ్రూపు నుంచి ఉత్తమ మార్కులు సాధించిన ఒక్కొక విద్యార్థికి రూ. 2500 చొప్పున ఆయన సతీమణి మంగ తాయారు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ద్వారా అందజేశారు. దాతల చేయూతను సద్వినియోగం చేసుకోని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి,మాజీ అధ్యక్షులు శ్రీరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, లయన్స్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు విశ్వనాథం, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వెంకటరమణ, మద్దిమడుగు సైదులు, ప్రణతి, శ్రీనివాసులు, వెంకన్న, నరేందర్, అంజయ్య, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

*యాదగిరిగుట్ట ఆగస్టు 15 ప్రభాతవార్త*

ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి శ్రీ లక్ష్మి ౣ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ యాదగిరి ఆధ్యాత్మిక మాస పత్రిక ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, దేవస్థానం నందు అన్ని పరిపాలన కార్యక్రమములు పేపర్ లెస్ డిజిటల్



విధానములో అమలు నిర్వహించే విధంగా శ్రీ యాదగిరి మాస పత్రిక ను ప్రారంభించారు. మంత్రి కొండా సురేఖ, మాట్లాడుతూ విద్య, వైద్యము, ప్రసాద వితరణ విరాళములన్నియు ఒకే ట్రస్ట్ గా నియమించి శ్రీ గరుడ ట్రస్ట్ ఏర్పాటు చేసారు అని తెలిపారు...(టికెట్ తో సంబంధము లేదు) అని ఆలయ ఈఓ వెంకటరవు అన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు...

*. యాదగిరిగుట్ట ఆగస్టు 15 ప్రభాతవా*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౣనరసింహస్వామి వారి వ్రత మండపంలో శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం సామూహిక వరలక్ష్మీ ౣ వ్రతాలు ఉచితంగా నిర్వహించారు. వరలక్ష్మీ ౣ వ్రత పూజలు ముత్తైదు వలచే నిర్వహించారు. వరలక్ష్మీ ౣ వ్రతం చేపట్టిన వారికి విన్నవారికి కలిగే



ప్రయోజనాలను గురించి తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము సామూహిక అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. సాంప్రదాయంగా ఘనంగా ఉచిత సామూహిక వరలక్షి ౣ వ్రత పూజలు నిర్వహించినందుకు మహిళలు నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

*ఆలేరు ఆగస్టు 15 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమముకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని, ఎమ్మెల్యే క్యాంపు, ఇందిరా కాంగ్రెస్ కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం పాల్గొని జాతీయ జెండా



ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అమరవీరుల ఆశయాలను సాధించాలని కోరారు. .ఆలేరు జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణంలో ఆర్ అజయ్ కుమార్ ,తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వి. ఆంజనేయులు ,6 వ వార్డు బహదూర్ పేట వార్డు కార్యాలయం లో కమిషనర్ బి శ్రీనివాస్ , బహదూర్ పేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురా లు మమత, కొలనుపాక గ్రామంలో పశు వైద్యశాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పెండెం శ్రీనివాస్ ,బహదూర్ పేట కురుమ సంఘం ఆవరణంలో కురుమ సంఘం అధ్యక్షులు బీదనీ కొమరయ్య, మదర్ డైరీ పాల సంఘం కార్యాలయంలో చైర్మన్ తీపి రెడ్డి సురేందర్ రెడ్డి, అంగన్వాడి కార్యాలయంలో అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సొంత నిధులతో విద్యార్థినీ విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. మాజీ పాల సంఘం చైర్మన్ దొంతుల సరేష్ టై, బెల్టులను అందజేశారు .ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, మాజి మున్సిపల్ మాజి చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వట్టిపల్లి శ్రీనివాస్, కుండే సంపత్, లక్ష ౣణ్, వస్పరి స్వామి, రవి కుమార్, జెట్టా బాలస్వామి, వస్పరి సత్తిష్, గజరాజు ప్రకాష్, ఖమ్మంపల్లి జహంగీర్, భాను, తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత వృత్తిని దెబ్బతీస్తున్న పాలకులు

*నడిగూడెం, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాల లో భాగంగా శుక్రవారం రత్నవరం గ్రామంలో పాపన్న జయంతి ఉత్సవాలు ప్రారంభించారు. సంఘం జెండాను సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ వెంకయ్య ఆవిష్కరించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి సంఘం సీనియర్ నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలోకల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 18 వరకు అమరుల వ్యాధిలో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కల్లుగీత కార్మిక వృత్తిపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు తమ లాభాలకై లిక్కర్, తంసప్, కోకో కోల తదితర శీతల పానీయాలు విపరీతంగా మార్కెట్లోకి తీసుకురావడంతో కలుగీత వృత్తి దెబ్బతింటుందన్నారు. గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అన్నారు. పెండింగ్ ఎక్స్రేషియా పైకం 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలన్నారు. బహుజనులంతా ఏకం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిర్యాల గురవయ్య, కాసాని శ్రీనివాసరావు, పోలంపల్లి నాగేశ్వరావు, మిర్యాల శీను, మండవనాగమణి, బెల్లంకొండ లింగయ్య, వీఎల్ఎన్ గౌడ్ , మాజీ సర్పంచ్ పసుపు వినయ వర్ధన్ (బాబు) ,కొంపెల్లి శంకర్, గుడిపూడి వెంకటేశ్వర్లు ,ఎరగాని వీరబాబు, బొల్లెపల్లి రాముడు ,కలకొండ వీరయ్య, మొలుగురి గురవయ్య, కూరాకుల వేలాద్రి ,గోగుల లక్ష ౣయ్య, రామకృష్ణ, కనకం రవి, పాల్గొన్నారు.

# కార్మికులకు, గ్రామ ప్రజలకు మేలు చేయడమే ఆశయం

*మేళ్లచెరువు ఆగష్ట్ 15 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలో గల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియాసిమెంట్ ప్రాంగణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు, పరిశ్రమ 39వ వార్షికోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. తొలుత జాతీయ పతాకాన్ని పరిశ్రమ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాం

రెడ్డి ఆవిష్కరించారు. తదుపరి జరిగిన సభలో సీతారాంరెడ్డి మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ కుటుంబాలకు, రామాపురం గ్రామంలోని ప్రజలకు, పరిసర గ్రా మాల ప్రజలకు మేలు చేయటమే ప్రియాసిమెంట్ ప్రధాన ఆశయమని అన్నారు. ఉచిత వైద్యశాలను నిర్మించి



ప్రతినిత్యం అనేక గ్రామాల ప్రజలకు ఉచి తంగా వైద్యం, మందులు అందిస్తున్నామని, వైద్యసేవల గురించి, విద్యాసేవల గురించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించారు. అన్ని విభాగాలకు చెందిన 45 మంది కార్మికులకు, ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు, ప్రోత్సాహక బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. పరిశ్రమ ప్రాంగణంలోగల శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయగణపతి ఆలయంలో, శ్రీకృష్ణ ఆలయంలో పరిశ్రమ తరపున వార్షిత్స వం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తదుపరి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల లో పరిశ్రమ సీనియర్ డీజిఎం చెరుకువాడ వెంకటేశ్వరరావు, సెక్యూరిటీ డీజిఎం వెంకటేశ్వర్లుతోపాటు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికు లు, సెక్యూరిటీ సిబ్బంది, విద్యార్థులు, వేదపండితులు, ప్రియా కాలనీలోగల అన్ని కుటుంబాల సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఎండి ఆసిఫ్

*మోటకొండూర్ ఆగస్టు 15 ప్రభాతవా*



మండలంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎండి ఆసిఫ్ కు ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం ప్రశంస పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమం తరావు చేతుల మీదుగా అందు కున్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రశంస పత్రం అందుకున్న ఎండి ఆసిఫ్ కు సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య, సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, నాయకులు, మండల ప్రజలు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# గట్టుప్పల్‌లో క్లస్టర్ పాఠశాలల రూపకల్పన ప్రారంభం

## మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి కసరత్తు

*గట్టుప్పల్ ప్రభాతవార్త 15*

మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి గారు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించిన ఆయన, ఇప్పుడు మోలిక సదుపాయాల అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొదటగా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి గారితో కలిసి గట్టుప్పల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం, అలాగే పద్మశాలి కాలనీ సమీపంలోని పల్లె ప్రకృతి వనం



వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలను టెన్ ప్లస్ టు స్థాయికి తగిన మోలిక సదుపాయాలతో, సహజ వెలుతురుతో, తక్కువ నిర్వహణ ఖర్చుతో, వాస్తు ప్రకారం నిర్మించాలనే



ఆలోచన వ్యక్తం చేశారు. "పాఠశాల భవనాలు చూసినప్పుడు దేవాలయాలలోకి వచ్చిన అనుభూతి కలగాలి. ట్రెడిషనల్, హిస్టారికల్ శైలిలో నిర్మాణాలు ఉంటాయి" అని రాజ్‌గోపాల్ రెడ్డి గారు అన్నారు. ప్రతి మండల కేంద్రంలో 1000 మంది విద్యార్థులు చదివేలా సదుపాయాలు కల్పించి, విద్యా ప్రమాణాలను పెంచడం లక్ష ౣ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్, పట్టణ లైట్ మోటార్ వెహికల్ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షారూఖ్ ఆవిష్కరించి మాట్లాడారు. నాటి మహనీయుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. యూనియన్ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ లైట్ మోటార్



వెహికల్ డైవర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్, అధ్యక్షుడు షేక్ షారుక్, గోదల సైదులు, దేవత్ చిన్ని, కప్పల ఉపేందర్, ఆర్ ఫణి, పెరుమాళ్ల ప్రవీణ్, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, మొండి కత్తి వెంకన్న, సిద్ధిఖ్, రత్నావత్ సైదులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున లో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**నూతనకల్.. ఆగస్ట్ 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే పురాణ ఘాతలను తెలియజేసే పౌరాణిక వేషధారణలతో పాటు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలు ధరింపజేశారు. ఈ వేషాధారణలు చూపులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు గౌరవ భావాలు పెంపొందించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శ్రీ కృష్ణాష్టమి ఇతివృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుమారగాని విజయలక్ష్మి ,, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, ముగుళ్ల వెంకట నారాయణ, మహమ్మద్ మతిన్, మధుసూదన్, రమేష్, వెంకట్, సౌమ్య, ప్రియాంక, నవ్య, రాజేశ్వరి, ప్రియాంక, హేమలత, సునీత, యాస్మిన్, పావని, అనూష, శృతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీఓ మారయ్య

**నాగారం ఆగస్టు 15 నప్రభాతవార్త:**




నాగారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీ ఓ ఇన్చార్జి ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న మారయ్య విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు చేసిన సేవకు గాను గుర్తింపుగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ అవార్డుకు ఎంపికైనారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఉత్తమ అధికారిగా ఏఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి

**మోతె, ఆగస్టు 15 ప్రభాత వార్త:**



తహసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. శుక్ర వారం సూర్యాపేట కలెక్టో ంట్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్, జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవా ర్డును అందుకున్నారు. ఉన్నతాధికారులు ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి, ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సిబ్బంది, మండల ప్రజలు, వివిధ శాఖల అధికారులు ఆయనను హార్దికంగా అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవవేడుకలు

**మద్దిరాల /ఆగస్టు 15: ప్రభాతవార్త:**



79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలోఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ ఆయేషా ఎంపీడీవో కార్యాలయంలో సత్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వీరన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు యూత్ సంఘాలు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు.

## స్థానిక వాపారుల దుకాణాలను ఆదరించాలి

**పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలని వారి వద్దనే మనము అవసరమైన సరుకులను వస్త్రాలను, కొనుగోలు చేయాలని పట్టణ కాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ భవనం వద్ద జరిగిన స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా వస్తున్నటువంటి వ్యాపారాలను చాలామంది వదులుకోలేక మరి పెట్టుబడులు పెట్టి నలుగురు ఉపాధి కల్పిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని వారికి జిల్లా ప్రజలు అండగా నిలవాలని అన్నారు. ల మనకు అవసరమైన వస్త్రాలను పండగల సమయంలో కొనుగోలు చేసి మన స్థానిక వ్యాపారులకు ఉపాధి కల్పించాలని అన్నారు. స్థానిక వ్యాపారులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారని కాబట్టి మనం కూడా వారికి అండగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సింగిరి కొండ రవీందర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, అనంతుల రాజా, పిఆర్వో పాపని యాదిగిరి, తేలుకుంట్ల వెంకన్న,, గుంటి మధుసూదన్, ఎలగందుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు




## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మోతె ఆగస్టు 15 ప్రభాత వార్త:**





79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకన్న, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులు, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై అజయ్ కుమార్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఇండ్ల ధనమూర్తి , వివిధ పార్టీల మండల అధ్యక్షులు జాతిపిత మహాత్మా గాంధీ ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నగేష్, ఏపిఎం మంజుల, మండల విద్యాధికారి కే గోపాలరావు, ఏ ఓ అరుణ, పశువైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుజిత్, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ ,గుండ్లపల్లి నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోద్దుఎస్.ఐ

**నాగారం ఆగస్టు 15 ప్రభాత వార్త:**



యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అని నాగారం ఎస్ ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్ కానిస్టేబుల్ లు రవీందర్ లావణ్య హోంగార్డ్స్ నాగయ్య సైదులు యువకులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ

**మోతె ఆగస్టు 15 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ,రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ప్రజలకు రేషన్ కార్డు అందించలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పుల్లారావు, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు సతీష్ బాబు, వెంకట్ రెడ్డి, వెంకన్న పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గునగంటి నాగ రాజు గౌడ్, డీలర్లు లబ్ధిదారులు పాల్గొ న్నారు.



## సాగర్ ఎడమ కాలువలోకి దూసుకెళ్లిన కారు

త్రుటిలో ప్రమాదం తప్పించుకున్న యువకుడు

నేరేడుచర్ల ,ఆగష్టు15, ప్రభాతవార్త:



హైద్రాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కారులో స్వంత గ్రామానికి వచ్చి బంధువుల ఇంటికి వెళుతుండగా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామం వద్ద గురువారం రాత్రి ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమకాల్వలోకి దూసుకెళ్లింది. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలం అన్నారం గ్రామానికి చెందిన నారాయణ నరేష్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సూర్యాపేటలో నూతన ఇంటి నిర్మాణం జరుగుతుండగా వచ్చాడు. అక్కడి నుంచి తన స్వగ్రామం అన్నారం కు వెళ్లాడు. మూడు రోజుల పాటు సెలవులు ఉండడంతో ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలులోని తన అత్తగారింటికి స్వంత ఎలక్ట్రికల్ కారులో బయలు దేరాడు. రాత్రి సమయం కావడంతో నాగార్జున్ సాగర్ ఎడమకాల్వ కట్ట మీద ప్రయాణం చేస్తుండగా దాచారం, మేడారం మార్గ మధ్యలో కల్లూరు గ్రామ రెవిన్యూ పరిధిలోని కాల్వలోకి ఉన్న ర్యాంపును రోడ్డుగా భావించి కారును అటుగా దింపాడు. వెంటనే సాగర్ కాల్వలో నీరు కనిపించడంతో అప్రమత్తమైన నరేష్ వెంటనే కారులో నుంచి దూకేశాడు. కారు నీటిలో మునిగి పోయింది. గత మూడు రోజులుగా భారీ వర్షం కురియడంతో సాగర్ లో ఎడమకాల్వకు నీటిని తగ్గించారు. నీరు తక్కువగా ఉండడంతో కారు పడిన చోటనే ఉండిపోయింది. శుక్రవారం కారును ట్రాక్టర్ సాయంతో తాడులు కట్టి బయటకు తీశారు. ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఎటువంటి కేసు నమోదు కాలేదని ఎస్ఐ తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 15:



స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ తహసీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో, మండల వ్యవసాయ కార్యాలయంలో, అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయా శాఖల్లోని, వివిధ హోదాల్లో ఉన్నటువంటి అధికారులు జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టి, స్వతంత్ర సమరయోధుల గురించి, స్వాతంత్రం రావడానికి వారు చేసిన కృషి గురించి సమావేశాల్లో వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, ఎస్సై సందీప్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి శశాంక్, మండల విద్యాధికారి శ్రీనివాస్, నాయకులు, పెద్దలు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు

నేరేడుచర్ల,ఆగస్టు15,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు చెరుకు ఏకలక్ష్మి కోరారు. శుక్రవారం స్థానిక అరిబండి భవన్ లో సీఐటీయు మండల కన్వీనర్ నీలా రాంమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బోజన కార్మికుల బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10వేలు వేతనం చెల్లించాలని, అగస్టు 15 నుంచి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామని ప్రకటణ చేసినప్పటికీ ఇంత వరకు అమలు చెయ్యలేదని వెంటనే సప్లై చేయాలని కోరారు. సమావేశంలో మొగిలిచర్ల రుద్రమ్మ, మంగమ్మ, జయమ్మ, శంబమ్మ, కృష్ణవేణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 15:



విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనీ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 10 వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, సొందు లు 30 వేల రూపాయల నగదును ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంతే కాకుండా పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపుకి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందన్నారు. ఈ ప్రోత్సాహం ప్రతి సంవత్సరం కొనసాగుతుందని, కష్టపడి చదివితే విజయాలు మీ వెంటే వస్తాయన్నారు. మంచిగా చదువుకొని పుట్టిన గ్రామానికి, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, నాయకులు, పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీ కి స్థల పరిశీలన చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ప్రభాతవార్త:పాలకవీడు ఆగస్టు 15:



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అగ్రికల్చర్ యూనివర్సిటీ కి అనుకూలమైన ప్రాంతాన్ని రాఘవాపురంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా 100 ఎకరాల విస్తీర్ణంతో అగ్రికల్చర్ యూనివర్సిటీని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. రావిపాడు గుండ్లపాడు గుండెబోయిన గూడెం పరిధిలోని 1/450 సర్వేనెంబర్ పరిధిలోని 130 ఎకరాల భూమిని పరిశీలించామన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీకి అనుకూలమైన ప్రదేశాన్ని ఎంచుకొని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుజ్జి మోతీలాల్ , మాజీ ఎంపీపీ గోపాల్ పాలకవీడు మండలం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు కాంగ్రెస్ నాయకుడు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 15*



పార్వతి జయ రామలింగేశ్వర స్వామి ఆటో యూనియన్ నార్కట్పల్లి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నల్గొండ రోడ్డులో దగ్గర అధ్యక్షుడు షేక్ జానీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి సాత్వతంత్ర్య సమరయోధులకు జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో దండు ఎల్లయ్య, వాకాటి మారయ్య, సిగ యాదయ్య, అమనగంటి సైదులు, వాకోటి నరసింహ, మరి రమేష్, వెంకట్ రెడ్డి, మట్టిపల్లి రవి ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు దెబ్బతిన్న గంటవారిగూడెం బ్రిడ్జి

రాకపోకలకు తీవ్ర అంతరాయం

నేరేడుచర్ల ,ఆగస్టు 15 ,ప్రభాతవార్త :



నేరేడుచర్ల మండలంలోఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని పెంచికల్ దిన్న గ్రామ పంచాయతీ పరిధిలోని గంటవారిగూడెం బ్రిడ్జి పూర్తిగా ద్వసం అయింది. పెంచికల్ దిన్న ఊర చెరువు అలుగు పోయడంతో పాటు భారీ వర్షంతో నీరు ఉధృతంగా బ్రిడ్జిపై నుంచి ప్రవహించడంతో మొత్తం ద్వసం అయ్యి రాళ్లు భయటకు తేలికనిపిస్తున్నాయి. పెద్ద పెద్ద గుంతలు పడడంతో పాటు కొంత దూరం ఏకంగా బ్రిడ్జి కొట్టుకపోయింది. నేరేడుచర్లకు త్వరగా రావాలంటే ఆ గ్రామ ప్రజలు ఈ బ్రిడ్జిపై నుంచే ఎక్కువ శాతం మంది వస్తుంటారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి మొత్తం ద్వసం కావడంతో పెంచికల్న్ గ్రామం నుంచి తిరిగి వెళ్లాల్సి రావడంతో దూరాభారం పెరుగుతుందని రాత్రి సమయంలో తిప్పలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వానాకాలం సీజన్లో ఇదే పరిస్థితి ఉంటుందని, బ్రిడ్జి ఎత్తు లేక పోవడంతో చిన్నపాటి వర్షానికి కూడా పై నుండి వరద రావడంతో బ్రిడ్జి మొత్తం దెబ్బతింటుంది. వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించి ఉపయోగంలోకి తీసుకరావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన ఎస్ఐ మోహన్ బాబు

హుజూర్‌నగర్ క్రైమ్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



79వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం హుజూర్‌నగర్ విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హుజూర్‌నగర్ క్యాంపు కార్యాలయంలో నూతనంగా నియమితులైన హుజూర్‌నగర్ ఎస్ఐ బండిమోహన్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఈ నెల 17,18,22 తేదీలలో జగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలని ,పట్టణంలో శాంతి భద్రతలను కాపాడాలని, ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

## రెపరెపలాడిన మువన్నెల పతాకం

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 15*

79వ స్వాతంత్య దినోత్సవ వేడుకలను మండలమంతటా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వేఛ్చా స్వాతంత్రాలను సాధించడానికి తమ ప్రాణాలను అర్పించిన నాయకులను కొనియాడుతూ వారిని స్మరించుకున్నారు. వేడుకలలో భాగంగా మండలంలోని తహశిల్దార్ కార్యాలయంలో, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, పిహెచ్‌సిలో, స్థానిక గ్రంధాలయం ఆవరణలో, ఇతర కూడళ్ళలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తహశిల్దార్ కార్యాలయంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఉమేశ్ ,పోలిస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్‌లు ఆయా కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారుూ్ా



# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



## ..మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం

**చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు నగదు బహుమతిని ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ పాఠశాలలు, వసతి గృహాలపైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలికసదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు. ఇందులోభాగంగా నియోజకవర్గవ్యాప్తంగా 43క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పోరేట్‌స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శుక్రవారం హైద్రాబాద్‌కు చెందిన ఆర్కిటెక్ట్ మురళితో కలిసి చండూరులోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టూకి సరిపడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలుగా ఉండాలని, మండల కేంద్రాల్లో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడీషనల్ హిస్టారికల్ భవనాల్లా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలతా మెయింటెనెన్స్ ఫ్రీగా ఉండేలా నిర్మాణాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వాస్తుప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని ఆయన అభిప్రాయపడ్డారు. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలలను ఆర్కిటెక్ట్ మురళికి దగ్గరుండి చూపించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకుడు డా. కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, దోటి వెంకటేష్‌యాదవ్, నల్లగంటి మల్లేశం, బూతరాజు దశరథ, కారింగు రామ్మూర్తి, కడారి లక్ష్మణ్ యాదవ్, గండూరి జనార్థన్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికోసం ప్రత్యేక ప్రార్థనలు



**కొండమల్లేపల్లి,15ఆగష్టు,ప్రభాతవార్త:** హోరేబు పెంతెకోస్తు మినిస్ట్రీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో దేశభక్తిని ఉద్దేశించి శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి, ప్రార్థన వీరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్ డి. సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ప్రతిఫలమే భారతదేశం స్వాతంత్ర్యం పొందిందని, దేశం క్షేమంగా ఉండాలని, పాలకులకు మంచి జ్ఞానాన్ని యేసుక్రీస్తు ప్రభువు అనుగ్రహించి ప్రజలకు మేలు చేయాలని, దేశాన్ని ఉన్నత స్థితిలోనడిపించాలని వారు కోరారు. అలాగే జై జవాన్, జైకిసాన్ అని సైనికులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారతదేశం విద్య, వైద్య, ఆరోగ్య, ఆర్థిక ,సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ రవికుమార్, పాస్టర్లు, విశ్వాసులు, యేసురత్నం, ప్రిడిపాల్, నెహెమ్యా, ప్రవీణ్, జాషువా, స్టీఫెన్, డేవిడ్, హోసన్న, రూబెన్, ఏలియా, శాంసన్, జగన్, నాతన్యేల్, ఆంటోనీ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**కొండమల్లేపల్లి,15ఆగష్టు,ప్రభాతవార్త:** మండలపరిధిలోని గుమ్మడవల్లి ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉత్తమ ప్రతిభకనబరిచిన ఆరుగురు విద్యార్థులకు డ్రీమ్‌హోమ్స్ తరుపున ఇంజనీర్ షేక్ ఫయాజ్ మెడల్స్, డిక్షనరీ, ప్యాడ్‌లను బహుమతిగా అందజేశారు. అనంతరం విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుపొందిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌నుఅభినందించి, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, యువజన నాయకులు శంకర్, గిరి, నరసింహ, శ్రీశైలం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విద్యార్థులను అభినందించిన ...మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి





**చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లోభాగంగా చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు 120మంది ఛావా చిత్రంలోని ఛత్రపతి శివాజీ స్టోరీకి సంబంధించిన దేశభక్తి గీతానికి నృత్యంచేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్‌నాయక్‌లతోపాటు ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, డిఈవో బొల్లారం భిక్షపతిలు నృత్య ప్రదర్శన చేసిన గాంధీజీ విద్యార్థులకు ఉత్తమ అవార్డును అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కృష్ణయ్య, నజీర్, మణిశంకర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, సాయి, బోడ విజయ్, డ్యాన్స్ మాస్టర్ తరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు బహుమతులు



**మర్రిగూడ,15ఆగష్టు,ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండలం ఖుదాబక్షుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థులకు శుక్రవారం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు మాతంగి నవీన్ బహుమతులను అందజేశారు. మొదటి ర్యాంకు సాధించిన గొలుకొండ శ్రావణికి రూ. 5116, రెండవ ర్యాంకు సాధించిన బిచ్యాల విగ్నేశ్వరికి రూ. 3016లను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం ,సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతున్న ప్రజా ప్రభుత్వం దేశంకోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తానేదార్‌పల్లి లచ్చయ్య, తానేదార్‌పల్లి ఇస్తారి, కారింగు నర్సింహ, సిరగోని రమేష్, పాశం యాదగిరిరెడ్డి, బొడ్డు కిరణ్, దుసారి హరీష్, సిర్పంగి నాగరాజు, పోలె మహేష్, గ్రామ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**మర్రిగూడ,15ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల కేంద్రంలో మర్రిగూడ తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిడివో, ప్రభుత్వ ఆసుపత్రి, మోడల్ స్కూల్, కెజిబివి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్వచ్ఛంధ సేవాసంస్థల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలు వేషధారణలు ఆహుతుతలను ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రీడారంగంలో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. మర్రిగూడ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ అందజేశారు. మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో సిఐ దూది రాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వహించాలంటే ఆరోగ్యం ముఖ్యమని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డితో సహా సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ ప్రభాతవార్త ఆగస్టు 15**

నల్గొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెంట్ ఆల్ఫాన్సెస్ పాఠశాల వద్ద ప్రతిరోజు విద్యార్థులతో రద్దీగా ఉంటుందని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకుగాను పాదాచారుల వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రహదారులతో పాటు ,మురికి కాలువలు, సిసి రోడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాదాచారుల వంతెన వల్ల ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా ఉండడమే కాకుండా, ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో నల్గొండ జిల్లాలో రహదారుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ, ముగింపు సమయంలో ఎక్కువ సందడి నెలకొంటుందని, అప్పుడు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, పాదాచారుల వంతెన నిర్మించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. అయితే విద్యార్థులు పోటీపడి రోడ్డును దాటేందుకు ప్రయత్నించవద్దని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు రోడ్డు భద్రతపై తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతినిత్యం 1000 నుండి 2000 మంది పిల్లలు ఈ పాఠశాల వద్ద రోడ్డు దాటడం వంటివి చేస్తున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని గుర్తించి పాదాచారుల వంతెన మంజూరు చేయడం సంతోషమని అన్నారు. పాదాచారుల వంతెన విద్యార్థులకే కాకుండా, రోడ్డును దాటి వెళ్లే వారికి, ప్రమాదాలు నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



జ్వరాలు తగ్గే వరకు కలకోవ లో హెల్త్ క్యాంప్ డిఎంహెచ్వో చంద్రశేఖర్మునగాల ఆగస్టు 15 ప్రభాతవార్త జ్వరాలు తగ్గేవరకు కలకోవలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డి ఎంహెచ్వో చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని కలకోవలో హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు, వైరల్ జ్వరాలు తగ్గుముఖం పట్టే వరకు హెల్త్ సిబ్బంది విధిగా కలకోవ హాజరై వైద్య సేవలు అందించాలన్నారు.గ్రామంలో ఇటీవలే ఆరుగురికి డెంగ్యూ వ్యాధి వ్యాపించడం పట్ల వైద్య సిబ్బందిపై ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది సర్వే ఆధారంగా జ్వరాల సోకిన వారి ఇంటింటికి ఆయన వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది గ్రామంలో వారం రోజులు పాటు డ్రైడే కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహర,డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీశైలం , జిల్లా అధికారులు సురేందర్, రేపాల వైద్యాధికారి వినయ్ కుమార్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే లక్ష్యం

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**డిండి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

రైతు సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారండిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద గంగా హారతి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. అనంతరం డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టు ద్వారా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల చెరువులు, కుంటలు నింపుట కొరకు డిండి మండలం లోని కామేపల్లి స్టేజ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేశారు. అనంతరం డిండి మండల కేంద్రంలోని బంజారా నాయకులు ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం వివాహా వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ ఏఈ పరమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి నేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు గడ్డమీది సాయి, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్ గౌడ్, ఎం ఏ ఖలీం, తూము బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, విజేందర్ రెడ్డి బుషిపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జిల్లా ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**జిల్లా ఎస్పి.. శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 15**

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ నేడు జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగరవేసిన అనంతరం జాతీయ గీతాలాపన ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం ఈ రోజు భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణములో గర్వంగా జరుపుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ , రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, రాము,శ్రీను నాయక్, మహ లక్ష్మయ్య ,జితేందర్ రెడ్డి ఆర్.ఐ లు సంతోష్,నరసింహా శ్రీనివాస్ యస్.ఐ లు,పోలీసు అధికారులకు సంఘం అధ్యక్షుడు జయరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్

**1.650 కిలోల గంజాయి, పల్సర్ బైక్ స్వాధీనం**

**హాలియా, ప్రభాతవార్త ఆగస్టు 15 ,**



నల్గొండ జిల్లా అనుముల మండలం అల్వాల్ ఎక్స్ రోడ్ వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను హాలియా పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం హాలియా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు అరెస్ట్ చేసిన ముఠా సభ్యుల వివరాలను వెల్లడించారు. ఏపీ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సిరిగిరిపాడు గ్రామానికి చెందిన వజ్రాల రాజశేఖర్, అనుముల మండలం, నల్గొండ జిల్లా పంగవానికుంట తండా కు చెందిన కుందాల వేణు, తిరుమలగిరి (సాగర్) మండలం, అల్వాల్ గ్రామానికి చెందిన గురజాల మహేందర్ అనే వ్యక్తులు కలిసి ఆంధ్రా ప్రాంతంలోని గడిగంటి అచ్చయ్య, తిరుమలకొండ యేసుబాబు అనే వ్యక్తుల వద్ద నుంచి గంజాయి తీసుకునేందుకు గాను ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అనుముల మండలం అల్వాల్ ఎక్స్ రోడ్ వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర గంజాయి సరఫరా చేస్తున్న క్రమంలో హాలియా పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు పరారీలో ఉండగా, వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 1.650 కిలోల గంజాయి (రూ.40 వేల విలువ), పల్సర్ బైక్ రూ.2 వేల నగదు ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి పై ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపర్చారు. గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను పట్టుకున్న హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, సిబ్బందిని మిర్యాలగూడ రాజశేఖర రాజు అభినందించారు.

## బుద్ధవనం సిబ్బందికి ప్రశంసా పత్రాలు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 15**

నాగార్జునసాగర్ బుద్ధ వనములో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బుద్ధవనం సిబ్బందికి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు బుద్ధవనంలోని మహా స్తూపం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. గత 20 సంవత్సరాలుగా బుద్ధ వనములో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రోత్సహించే విధంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ నాజిష్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం జాతీయ పతాకాన్ని వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఫ్రీడమ్ చెకప్ ద్వారా 13, 14, 15, తారీకులలో ఓపి ఉచిత సౌకర్యం కల్పించినట్లు, అదేవిధంగా ఈనెల 14న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 30 మంది వలస కార్మికులకు ఉచితంగా ఓపి, చికిత్స, ల్యాబ్, మందులు, సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషి ఫలితంగానే బ్రిటీష్ వల్ల పాలకుల నుంచి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు బయ్యా నారాయణ, బయ్యా నారాయణ, బయ్యా దయాకర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గండూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 15, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎంజీ రోడ్ లో గండూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గండూరి శంకర్ జండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం గండూరి బ్రదర్స్ ఆవరణలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు స్వతంత్ర పోరాటంలో అమరులైన వీరులను గుర్తు చేసుకుంటూ స్వాతంత్రం కోసం అమరులైన గొప్ప వ్యక్తులు ఎంతోమంది ఉన్నారని వారందరినీ స్మరిస్తూ ప్రతి ఒక్కరికి 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చేశారు ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్, మెరుశెట్టి కోటేశ్వర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, అనంతుల రాజు,దూలం నగేష్, గండూరి బ్రదర్స్ అండ్ స్టాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యు త్ శాఖ లో ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న సతీష్

**బీర్ పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన విద్యుత్ లైన్మెన్ సతీష్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖలో సతీష్ అందించిన సేవలకు గాను విద్యుత్ శాఖ ఉత్తమ ఉద్యోగిగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ సుదర్శన్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు,సహోద్యోగులు లైన్మెన్ సతీష్ ని అభినందించారు. ఇప్పటివరకు తను విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తు పలు అవార్డ్ తీసుకున్నట్లు లైన్మెన్ సతీష్ తెలిపారు. బీర్పూర్ లైన్మెన్ గా ప్రశంస పత్రం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యుత్ సేవలలో ప్రజలకు ఎలాంటి అంతరాయం ఏర్పడిన తనకి సమాచారం ఇవ్వాలని సాధ్యమైనంత త్వరగా సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ ప్రోత్సాహక బహుమతులు

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో గత విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ఎంఈఓ సీతాలక్ష్మి తన భర్త శేషగిరి తో కలిసి రూ. 24 వేలు నగదు బహుమతి పంపిణీ చేశారు పాఠశాలలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున నగదు బహుమతి అందించగా, అత్యధిక హాజరు శాతం సాధించిన ఇరువురు విద్యార్థులకు రూ. 3 వేలు నగదును బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు తమ వంతు కృషిగా ఇట్టి బహుమతులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగారం ఆగస్టు 15 ప్రభాతవార్త:**







భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్ కార్యాల యంలో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయంలో డి ఈ ఈ బాబురావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య పోలీస్ స్టేషన్లో సీఐ నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కృష్ణ కాంత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు మహిళా మండలి సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకన్న లో జాతీయ జెండాలు ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య డిటి షాహిని బేగం సూపరిండెంట్ ముత్తయ్య పి ఆర్ ఎ ఈ ఈ మహేష్ ఐకేపీ సి సి గిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న శ్రీనివాస్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నేరెళ్ల 10 గ్రామాలతో కలుపుకొని విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పోలాస శ్రీనివాస్ కి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్సీ సుదర్శనం చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు ఎస్సీ సుదర్శనం మాట్లాడుతూ స్వతంత్ర దినం మంచి రోజు నాడు ప్రభుత్వ అధికారుల సేవను గుర్తించడం గర్వకారణం అన్నారు పోలాస శ్రీనివాస్ మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉంది సేవలను గుర్తించి జిల్లా అధికారుల చేత ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

బుగ్గారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తిరుపతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అబ్జల్ మీయా, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సతీష్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అక్షిత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు వేముల సుభాష్, బుగ్గారం గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ సెక్రెటరీ అక్బర్, జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాబు రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, నాయకులు జంగ శ్రీనివాస్, పెద్ద నవేణి శంకర్ తాడేపు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# నాటి మహనీయుల త్యాగం మరువలేనిది

**సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 15, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షులు వెన్న రామచంద్రా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ , స్వాతంత్ర్యంను అనుభవిస్తున్నామని అన్నారు. ఆ మహనీయుల త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వనాథం,పాలవరపు వెంకటేశ్వర్లు, వీరవెల్లి రామ్మూర్తి, దునక నరసయ్య, గన్నారపు లక్ష్మీ నరసయ్య, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో యూరియా కోసం చెప్పుల క్యూ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం సింగిల్ విండో కార్యాలయం ఎదుట చెప్పులతో క్యూ కట్టారు. వర్షాకాలం ప్రారంభమైన యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి రైతులు కార్యాలయం ఎదుట నిరీక్షించి సహనం కోల్పోవడంతో చెప్పులు క్యూలో పెట్టి వెళ్లారు. నాలుగు లారీలకు డీడీలు చెల్లిస్తే సగం లారీ యూరియా వచ్చి రైతులంతా ఒకేసారి కార్యాలయానికి రావడంతో సమస్య ఉత్పన్నమైందని సింగిల్ విండో సీఈవో రాజయ్య ఈ సందర్భంగా తెలిపారు.

# ఉత్తమ సేవలకు తహసిల్దార్‌కు ప్రశంస పత్రం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలంలో ఉత్తమ సేవలందిస్తున్న తహసిల్దార్ మారుతి రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో తహసిల్దార్ కు ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం పొందిన తహసిల్దార్ కు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి లతోపాటు రెవెన్యూ సిబ్బంది ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

**ధర్మపురి, ప్రభాతవార్త:**

భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన యమధర్మరాజు ఆలయంలో శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు స్వామివారికి పురుష సూక్తం,శ్రీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం,ఆయుష్య హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు నృసింహ స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు

# టీఎన్జీఓ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల టిఎన్జిఓ జిల్లా శాఖ కార్యాలయం లొ శుక్రవారం టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, రూరల్ తహసీల్దార్ అరుణ్, సంఘ నాయకులు మహమూద్, సాహెద్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.